సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి...
www.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 7 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 104
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


పంచాంగం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహళ ద్వాదశి ఉ.11.02, పూర్వాషాఢ రా.3.00 వర్జ్యం మ.1.01 నుంచి 2.34 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.11.52 నుంచి మ.12.38 వరకు

## ఏపీ అంచనా బడ్జెట్
# రూ.3లక్షల కోట్లు


2 లో

## నేడు ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్

● రూ. 3 లక్షల కోట్లకు మించి సమర్పణ ● రాబడులు అంతంతే... స్వరూపంలో పెరుగుదలా అంతే ● రూ.10.21 లక్షల కోట్లు దాటిన రాష్ట్ర రుణం ● ప్రతి ఒక్కరిపై ఉన్న తలసరి అప్పు రూ.2,04,365 ● రాబడి పెంచుకునేందుకు పదేపదే పన్నులు ● ఐదేళ్లలో 1.08 లక్షల కోట్లు చెల్లించిన పౌరులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ను బుధవారం సమర్పించబోతోంది. దాదాపు రూ.3లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ బడ్జెట్ సమర్పించే అవకాశం ఉంది.

## తెలంగాణ నుంచి
# సోనియా పోటీ
## ఖమ్మం లోక్‌సభ? రాజ్యసభ?


3 లో

● సోనియాని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవెన్యూ మంత్రి పొంగులేటి

## మళ్లీ 72 వేల పైకి సెన్సెక్స్


5 లో

● ట్రేడింగ్ ప్రారంభం నుంచి లాభాల్లో కొనసాగిన మార్కెట్లు
● 455 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
● 158 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

### ఉత్తరాఖండ్ అసెంబ్లీలో
## ఉమ్మడి పౌరస్మృతి బిల్లు


6 లో

● ప్రవేశపెట్టిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ● స్వాతంత్ర్యానంతరం దేశంలోనే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు
## 10వేలు జరిమానా


6 లో

● కేసును కొట్టియాలని వేసిన పిటిషన్ తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం ● మార్చి 6న ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుకావాలని ఆదేశం


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# సుపరిపాలన అందించాం


2 లో

● కఠినమైన పరిస్థితుల మధ్య అధికారంలోకి వచ్చాం ● కరోనాతో మూడేళ్లలో రాష్ట్రం రూ.66,116 కోట్లు నష్టపోయింది
● విభజన కారణంగా ఏటా రూ.13 వేలకోట్లు నష్టం● రూ.4.12 లక్షల కోట్ల అప్పులతో మన ప్రయాణం ప్రారంభించాం ● గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్

*నోరు తెరిస్తే చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నానని అంటారని, అనుభవం అనేది రాష్ట్రాలకు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, ఏ అనుభవం లేకుండానే రాష్ట్రానికి సుపరిపాలన అందించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సీఎం జగన్ ప్రసంగిస్తూ గత 57 నెలల్లో జరిగిన మంచిని ప్రస్తావిస్తూనే చంద్రబాబు తీరును ఎండగట్టారు.*

### వైసీపీ పెత్తందారుల ముందు
# దళితుల ఆత్మగౌరవానికి భంగం

● దళిత ఎమ్మెల్యేలకే ట్రాన్స్ ఫర్లు.. నోరెత్తితే సీట్లు రద్దు ● ఈసీ కార్యాలయంలో డేటా చోరీపై సీబీఐ విచారణ జరపాలి
● ఊరూరా విధ్వంసమే రాష్ట్రంలో జగన్ మార్క్ ● జె బ్రాండ్స్ తరిమేసి మద్యం ధరలు నియంత్రిస్తాం ● జగన్‌కు పులివెందులలోనే దిక్కులేదు...కుప్పంలో వేలు పెడతాడా? ● జీడీ నెల్లూరు రా...కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు


2 లో

## అంతో ఇంతే!




బాబు కన్నా ముందు
మనం వెళ్లొద్దా సార్

### వైసీపీ ఎర్ర చందనం మాఫియా
# దారుణాలకు పరాకాష్ట

● కానిస్టేబుల్ గణేశ్ మృతిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆందోళన ● కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై మెరుపు దాడులకు పాల్పడిన స్మగ్లర్లు

*అన్నమయ్య జిల్లాలో ఎర్ర చందనం స్మగ్లర్లను అడ్డుకున్న టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేశ్ ఆ ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఎర్రచందనం స్మగ్లర్లు తమ వాహనంతో కానిస్టేబుల్ గణేశ్ ను ఢీకొట్టారు. ఆసుపత్రికి తరలిస్తుండగా కానిస్టేబుల్ గణేశ్ మృతి చెందాడు. ఈ ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ భగ్గుమన్నారు.*


2 లో

# బీజేపీకి పెరిగిన ప్రజాదరణ

● లీగల్ సెల్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు ● భారతీయ జనతాపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ● బిజెపి కార్యాలయంలో రాష్ట్ర లీగల్ సమావేశం ● లీగల్ సెల్ ప్రారంభ సమావేశం పాల్గొని దిశానిర్దేశం చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

*బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. రెండు నెలల్లో మనం ఎన్నికలను ఎదుర్కోబోతున్నామని, అన్ని స్థాయిల్లో క్యాడర్ ను ఇందుకు సన్నాహం చేయాలని కోరారు. ప్రతి పార్లమెంట్ నియోజక వర్గంలో కార్యాలయాలు ఏర్పాటు చేశామని, ఈ ఎన్నికలు లో బీజేపీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పొత్తు మీద నిర్ణయం అనేది కేంద్ర పెద్దలు నిర్ణయం చేస్తారని, వారి ఆదేశాలు వచ్చే వరకు బీజేపీ బలోపేతం చెందేలా ప్రతి కార్యకర్త నిబద్దతతో ఎన్నికల లోపని చేసేవిధంగా తయారు గా ఉంటామన్నారు.*


2 లో

## వైద్య పరికరాల ఉత్పత్తికి 24 వేల కోట్లతో ప్రోత్సాహం



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : అధునాతన వైద్య పరికరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా వాటి ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 24,300 కోట్ల రూపాయలతో అనేక ప్రోత్సాహక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా వెల్లడించారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ 2020-21 నుండి 2022-23 వరకు 2,2274 డాలర్ల విలువైన వైద్య పరికరాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోగా దేసం నుంచి కేవలం 8846 డాలర్ల విలువైన వైద్య పరికరాలను మాత్రమే ఎగుమతి చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా అధునాతన వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. దేశీయంగా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు రూ.3240 కోట్ల రూపాయలతో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీంను (పిఎల్ఐఎస్) రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన కంపెనీలకు దేశీయంగా ఉత్పత్తి చేసిన వైద్య పరికరాల అమ్మకాలపై 5% నగదు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. రేడియో థెరపీ, ఇమేజింగ్ డివైసెస్, ఎనస్థీషియా, కార్డియో రెస్పిరేటరీ, క్రిటికల్ కేర్, ఇంప్లాంట్స్ వంటి నిర్దేశిత సెగ్మెంట్లలో 5 సంవత్సరాల కాలానికి ఈ పథకం ద్వారా ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 26 కంపెనీలకు ఆథరైజేషన్ మంజూరు చేసినట్లు ఖుబా చెప్పారు. ఈ పథకం కింద ఎంపికైన 55 కంపెనీలకు 6 సంవత్సరాల పాటు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందిస్తుంది.

# ఏపీ అంచనా బడ్జెట్ రూ.3లక్షల కోట్లు

● నేడు ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ● రూ. 3 లక్షల కోట్లకు మించి సమర్పణ ● రాబడులు అంతంతే...స్వరూపంలో పెరుగుదలా అంతే ● రూ.10.21 లక్షల కోట్లు దాటిన రాష్ట్ర రుణం ● ప్రతి ఒక్కరిపై ఉన్న తలసరి అప్పు రూ.2,04,365 ● రాబడి పెంచుకునేందుకు పదేపదే పన్నులు ● ఐదేళ్లలో 1.08 లక్షల కోట్లు చెల్లించిన పౌరులు




గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ను బుధవారం సమర్పించబోతోంది. దాదాపు రూ. 3లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ బడ్జెట్ సమర్పించే అవకాశం ఉంది. అంచనాలు ఈ స్థాయిలో ఉన్నా, వాస్తవంగా ఆ మేరకు ఖర్చుచేయగల వనరులు సమకూరుతాయా అన్నది ప్రశ్నార్థకమే. అన్ని ప్రభుత్వశాఖల నుంచి డిసెంబరు ప్రారంభంలోనే బడ్జెట్ అంచనాలను స్వాగతించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చుకు తగ్గట్టుగా కొద్దిశాతం పెరుగుదలతోనే అంచనాలు సమర్పించాలని కోరారు. కసరత్తు పూర్తయిన తర్వాత క్రోడీకరించిన మొత్తం దాదాపు రూ. 3.20 లక్షల కోట్లుగా ఉంది. వైసీపీ ప్రభుత్వం గత అయిదేళ్లలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలు, వాస్తవ ఖర్చులను పరిశీలిస్తే అనేక సందర్భాల్లో చాలా వ్యత్యాసం ఉంటోంది. రాబడులను సరిగా అంచనా వేసుకోలేకపోవడం, అభివృద్ధికి ఊతమిచ్చి ఆదాయాన్ని పెంచుకునే కార్యక్రమాలు చేపట్టకపోవడంతో వాస్తవాలకు, అంచనాలకు మధ్య సంబంధం లేకుండా పోతోంది. ఏ ఏటికాయేడు బడ్జెట్ స్వరూపం పెంచుకునే విషయంలో పురోగతి అంతంతమాత్రంగా ఉంటోంది. 2019-20 నుంచి 2020-21 నాటికి 2శాతం తక్కువ మొత్తంతో బడ్జెట్ సమర్పించారు. ఆ తర్వాత సంవత్సరంలో 2శాతం మాత్రమే అంచనాలు పెంచారు. 2022-23లో మాత్రం దాదాపు 11.7శాతం మేర బడ్జెట్ అంచనాలు పెంచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో అంతకుముందు ఏడాదితో పోలిస్తే సుమారు 10% పెరుగుదల కనిపించింది. అయిదేళ్లలో సాధించాల్సిన స్థాయిలో ఈ బడ్జెట్ మొత్తంలో ప్రగతి కనిపించడం లేదు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే ఆ మేరకు రాబడులు పెరిగితేనే బడ్జెట్ స్వరూపం పెరుగుతుంది. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా, ఆదాయ ద్వారాలు తెరవకుండా, పారిశ్రామిక, సేవారంగం వృద్ధి చెందే కార్యకలాపాలు చేపట్టకుండా సాగడం వల్లే రాబడులు.. వాటితోపాటే ఖర్చులూ పెరగ లేదు. మొత్తం బడ్జెట్ స్వరూపాల్లోనూ పెద్ద మార్పులు కనిపించడం లేదు.

**వాస్తవంలో ఇంతేనా? :** జగన్ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఖర్చులు తక్కువే ఉంటున్నాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 76% మాత్రమే ఖర్చు చేయగలిగారు. 2020-21, 2022-23 సంవత్సరాల్లో అంచనాలతో పోలిస్తే 83% ఖర్చుచేశారు. కిందటి ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం 93% ఖర్చుచేసినట్లు పేర్కొంటున్నా వాస్తవ లెక్కలు ఈసారి వెల్లడించాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 2,79,279.27 కోట్ల అంచనాతో బడ్జెట్ ప్రవేశపెట్టినా తొలి పది నెలల్లో 67శాతమే ఖర్చుచేసినట్లు కాగ్ గణాంకాలు పేర్కొంటున్నాయి. బడ్జెట్ అంచనాల్లో మూలధన వసూళ్లకు, కాగ్ ఇచ్చిన లెక్కల్లో మూలధన వసూళ్లకు మధ్య దాదావు రూ. 20వేల కోట్ల వ్యత్యాసం కనిపిస్తోంది.

> **మూడు నెలలకే ఆమోదం**
>
> ఎన్నికల సంవత్సరం కావడంతో ప్రభుత్వం ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ మాత్రమే సమర్పిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ సమర్పించినా మూడు నెలల కాలానికే బడ్జెట్కు చట్టసభల ఆమోదం తీసుకుంటుంది. ఎన్నికల తర్వాత ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెడుతుంది.

**రూ. 10.21 లక్షల కోట్లు దాటిన రాష్ట్ర రుణం :** ప్రతి ఒక్కరిపై ఉన్న తలసరి అప్పు రూ. 2,04,365. ఇవన్నీ పన్నుల రూపంలో చెల్లించేది ప్రజలే. జగన్ మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర అప్పులు, చెల్లింపుల భారం జనవరి ప్రారంభానికే రూ. 10.21 లక్షల కోట్లను దాటింది. అసలు ప్రభుత్వ అప్పుతో మనకేంటి సంబంధం? దాన్ని ప్రభుత్వమే తీర్చుకుంటుంది కదా అని సామాన్య ప్రజలు చాలామంది అనుకుంటారు. కానీ ఆ అప్పులన్నీ తీర్చేది ప్రజలే. ప్రభుత్వం తనకొచ్చే రాబడి నుంచే ఈ రుణాలను తీరుస్తుంది. ఆదాయంలోనూ 70శాతం ప్రజల నుంచే పన్నుల రూపంలో వసూలు చేస్తుంది. అంటే ప్రభుత్వ అప్పులు పెరిగే కొద్దీ పౌరులపై పన్నుల భారం అదేస్థాయిలో పెరిగిపోతుంది. ఈక్రమంలోనే ప్రభుత్వం జనం జేబుల్లోంచి అనేక రూపాల్లో డబ్బులు లాగేసుకుంది. వారిపై ఇతర రాష్ట్రాల్లో కనిపించని ఎన్నో భారాలు మోపి, బాదుడే బాదుడు కొనసాగించింది.

**అయిదేళ్లలో రూ. 1.08 లక్షల కోట్లు వసూలు :** వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లలో వివిధ పన్నులు, ఛార్జీల రూపంలో ప్రజలపై మోపిన భారం రూ. 1.08 లక్షల కోట్లు. అంటే ప్రజల నుంచి ఏ స్థాయిలో పిండుకుందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న పన్నులకు, పొరుగు రాష్ట్రాల్లో విధిస్తున్న పన్నులకు మధ్య చాలా తేడా ఉంటోంది. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలో డీజిల్, పెట్రోలు ధరల భారం ఎక్కువ. ఆంధ్రప్రదేశ్లో లీటరు పెట్రోలు ధర రూ. 111.87 ఉండగా కర్ణాటకలో రూ. 101.94, తమిళనాడులో రూ. 102.70, ఒడిశాలో రూ. 103.19. తెలంగాణలో రూ. 109.66. ఏపీలో లీటరు డీజిల్ ధర రూ. 99.61 ఉండగా... కర్ణాటకలో రూ. 87.89, తమిళనాడులో రూ. 94.24, ఒడిశాలో రూ. 94.76, తెలంగాణలో రూ. 97.82. పన్నుల రాబడి, పన్నేతర రాబడి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లు... ఈ మూడింటితోనే రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు వస్తాయి. ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్నా, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలన్నా, అభివృద్ధి పనులు చేయాలన్నా, అప్పులు తీర్చాలన్నా, వడ్డీలు చెల్లించాలన్నా ఈ ఆదాయమే ఆధారం.

**ఆదాయంలో 70% వచ్చేది పన్నుల నుంచే :** ప్రభుత్వానికి రూ. 100 ఆదాయం సమకూరాలంటే 70 రూపాయలను పన్నుల రూపంలో ప్రజల జేబుల్లో నుంచి తీసుకుంటుంది. ముఖ్యంగా జీఎస్టీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, భూమి శిస్తు, అమ్మకపు పన్ను, రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీలు, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా (ఇదీ ప్రజలపై పడే భారమే), ఇతర సుంకాలను ప్రజలపైనే వేస్తుంది. లెక్కకు మిక్కిలి అప్పులు చేస్తూ వాటిని తీర్చేందుకు శ్రమ పడుతున్న జగన్ సర్కారు మనపై ఇప్పటికే ఎన్నో భారాలు మోపింది. మరోవైపు స్టేట్ ఎక్సైజ్ డ్యూటీ ద్వారా కూడా ప్రభుత్వం భారీగా ఆదాయం సమకూర్చుకుంటోంది. మద్యంపై పన్నులు పెంచుతోంది. 2019-20లో ఎక్సైజ్ పన్ను రూపంలో రాష్ట్రానికి రూ. 6,914.75 కోట్లు వస్తే వరుసగా ఆ తర్వాతి సంవత్సరాల్లో రూ. 11,575.07 కోట్లు, 14,702.86 కోట్లు, రూ. 16,167.36 కోట్లకు పెరగడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 18,000 కోట్ల వరకు వసూలు చేసుకునే ప్రయత్నాలు సాగిస్తోంది. కొత్త వాహనాలపై జీవితకాలపు పన్ను పెరిగిపోయింది. హరిత పన్నునూ విధిస్తోంది. ఈ రెండింటి రూపంలోనే ఏటా ప్రజల నుంచి రూ. 409 కోట్ల వరకు వసూలు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను మూడుసార్లు పెంచేసింది. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ప్రజలపై చెత్తపన్ను వేసింది.

> **తొమ్మిదేళ్లలో తీర్చాల్సిన అప్పు రూ. 3,47,944 కోట్లు**
>
> కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) తెలిపిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 మధ్య కాలంలో రూ. 3,47,944.64 కోట్ల అప్పును తీర్చాలి. అంటే అసలు, వడ్డీని తీర్చేందుకు ఏడాదికి సుమారు రూ. 40 వేల కోట్ల వరకు వెచ్చించాల్సి ఉంటుంది. వివిధ కార్పొరేషన్ల అప్పులు, ఇతర పెండింగు చెల్లింపుల భారాలు కలిపితే రాబోయే ఐదేళ్లలో ఏడాదికి రూ. 93 వేల కోట్ల నుంచి రూ. 1.30 లక్షల కోట్లకు ఈ చెల్లింపుల భారం పెరిగిపోయే ప్రమాదం కనిపిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారమే 2020-21 నుంచి 2023-24 మధ్య అప్పులు, వడ్డీల చెల్లింపుల భారం ఏకంగా 37శాతం పెరిగిపోయింది. మరోవైపు ప్రతి సంవత్సరం జగన్ సర్కారు రుణాల భారం పెంచుకుంటూ వచ్చింది. అప్పుల ద్వారా సమకూరిన నిధులను ఆస్తుల సృష్టికి, ఆదాయం పెంపునకు వెచ్చించకుండా రెవెన్యూ వ్యయానికి మళ్లించింది. ఫలితంగా రాష్ట్ర రాబడి పెరగలేదు. ఈ పరిస్థితుల్లో అప్పులు తీర్చాలంటే ప్రభుత్వం సహజంగానే పన్నుల భారం మోపే ప్రమాదమే ఎక్కువ. అంతిమంగా ఆ అప్పుల భారం ప్రజలపైనే పడుతోంది.

# ఏపీ అసెంబ్లీలో గందరగోళం

● టీడీపీ సభ్యుల సస్పెన్షన్ ● పెరిగిన ధరలపై వాయిదా తీర్మానాన్ని ఇచ్చిన టీడీపీ ● వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన స్పీకర్ తమ్మినేని ● స్పీకర్ ఛైర్ వద్దకు వచ్చి ఆందోళన చేసిన టీడీపీ సభ్యులు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ రెండో రోజు సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. ఈరోజు సభ ప్రారంభమైన వెంటనే నిత్యావసర వస్తువుల ధరలపై టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం తిరస్కరించారు. దీంతో, వాయిదా తీర్మానంపై చర్చను చేపట్టాలని డిమాండ్ చేస్తూ టీడీపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. పెరిగిన ధరలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ అంశంపై చర్చించాల్సిందేనని పట్టుపట్టారు. అయితే టీడీపీ సభ్యుల అరుపులను స్పీకర్ పట్టించుకోలేదు. మరోవైపు టీడీపీ సభ్యుల నినాదాల మధ్యే మంత్రులు పలు బిల్లులను ప్రవేశపెట్టారు. దీంతో, టీడీపీ సభ్యులు పోడియంలోకి దూసుకు పోయారు. పోడియం ఎక్కి మరీ నినాదాలు చేశారు. స్పీకర్ ఛైర్ వద్దకు దూసుకొచ్చిన టీడీపీ సభ్యులు బాదుడే బాదుడు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో శాసనసభలో తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. దీంతో, టీడీపీ సభ్యులను అసెంబ్లీ నుంచి ఒక రోజు స్పీకర్ సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తీర్మానాన్ని స్పీకర్ చదువుతున్న సమయంలో స్పీకర్ పోడియంలో టీడీపీ సభ్యులు ఈలల వేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ... వారు అక్కడి నుంచి కదలలేదు. దీంతో, మార్షల్స్ వచ్చి వారిని బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో కూడా టీడీపీ సభ్యులు ఈలలు వేసుకుంటూనే బయటకు వెళ్లారు.

**గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించాం: అసెంబ్లీలో స్పీకర్ తమ్మినేని ప్రకటన :** టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించినట్టు అసెంబ్లీ వేదికగా స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 2021 ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాపై ఇంతకాలం ఎలాంటి చర్యలు తీసుకోని స్పీకర్ రెండు వారాల క్రితం ఆమోదించారు. తన రాజీనామాను ఆమోదించిన రోజు గంటా స్పందిస్తూ పవిత్రమైన ఆశయం కోసం తాను రాజీనామా చేశానని చెప్పారు. రాజీనామా తర్వాత స్పీకర్ ను వ్యక్తిగతంగా పలు మార్లు కలిసి రాజీనామాను ఆమోదించాలని కోరినప్పటికీ ఆయన ఆమోదించలేదని తెలిపారు. తన రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్ లో ఉంచిన స్పీకర్ ఇప్పుడు కుట్రకోణంతో తనను అడగకుండానే ఆమోదించారని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజీనామాను ఆమోదించారని ఆరోపించారు. తన రాజీనామాను ఆమోదించడంపై న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు.

# వైసీపీ పెత్తందారుల ముందు దళితుల ఆత్మగౌరవానికి భంగం

● దళిత ఎమ్మెల్యేలకే ట్రాన్స్ ఫర్లు..నోరెత్తితే సీట్లు రద్దు ● ఈసీ కార్యాలయంలో డేటా చోరీపై సీబీఐ విచారణ జరపాలి ● ఊరూరా విధ్వంసమే రాష్ట్రంలో జగన్ మార్క్ ● జె బ్రాండ్స్ తరిమేసి మద్యం ధరలు నియంత్రిస్తాం ● జగన్కు పులివెందులలోనే దిక్కులేదు... కుప్పంలో వేలు పెడతాడా? ● జీడీ నెల్లూరు రా... కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

చిత్తూరు జిల్లా జీడీనెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : పులివెందులలోనే జగన్ ఫ్యూజ్ కాలిపోయింది. వైసీపీ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభంజనానికి ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం. చిత్తూరు జిల్లాలో మీ మధ్యే పెరిగా. రాజకీయాల్లో ఎవరికీ దక్కని గౌరవం నాకు దక్కిందంటే అది మీ వల్లే. ఎర్రచందనం స్మగ్లింగ్ చేసేవారిని, అవినీతికి పాల్పడే వారిని హెచ్చరిస్తున్నా..ఇక రెండు నెలలే మీ బాగోతం. తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. నా చిన్నతనంలో గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు. ఒక ముఖ్యమంత్రిగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా. సోలార్, గాలితో నేడు కరెంట్ ఉత్పత్తి అవుతోంది. నేడు డ్రైవర్ లెస్ కార్లొచ్చాయి. సంస్కరణల వల్ల సంపద పెరుగుతుంది. పెరిగిన సంపద పేదలకు అందాలి. పేదరికం లేని సమాజం చూడాలన్నదే నా జీవిత లక్ష్యం. హైదరాబాద్ ను నాడు ఐటీ హబ్ గా అభివృద్ధి చేశా. జగన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం. అందుకే రాతియుగం వైపు పోకుండా స్వర్ణయుగం వైపు రావాలని రా..కదలిరా అని పిలుపునిచ్చారు.

**వాలంటీర్లు వైసీపీకి సేవ చేస్తే వదిలిపెట్టం**

ఓడిపోతాడని జగన్ రెడ్డి మానసిక రోగంతో బాధపడుతున్నారు. సిద్ధం అంటూ అవినీతి సొమ్ముతో పెద్దపెద్ద కటౌట్లు పెట్టాడు. కానీ జగన్ ని ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారు. సిద్ధం అని కటౌట్ చూసినప్పుడు ఉపాధి లేక వలసలు, పెరిగిన ధరలు, బడుగు బలహీనవర్గాలపై దాడులతో పాటు ప్రభుత్వం మిమ్మల్ని పెట్టిన ఇబ్బందులన్నీ గుర్తుకు రావాలి. ఇతను మాకు వద్దు అని ఛీ కొట్టాలి. ఎన్నికల వరకు మీరంతా స్వర్ణయుగం కోసం కష్టపడండి. ఎన్నికల్లో మీరు బటన్ నొక్కితే జగన్ రెడ్డి మైండ్ బ్లాంక్ అవ్వాలి. దానికి మీరు సిద్ధమా? జగన్ ని నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకెళ్లక తప్పదు. టీడీపీ వస్తే వాలంటీర్లను తొలగిస్తామని జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తే మేం వ్యతిరేకించం..కానీ వైసీపీకి సేవ చేసేవారిని వదలిపెట్టం. వాలంటీర్లతో జగన్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. జగన్ వల్ల రాష్ట్రం ఎలా నష్టపోయిందో ప్రతి ఇంటికి వెళ్లి మీరే వివరించాలి. మీరే నాకు స్టార్ క్యాంపెనయిర్లు. జగన్ మార్క్ అంటూ కొత్తగా ప్రచారం మెదలు పెట్టారు. టీడీపీ హయాంలో రూ. 200 కరెంట్ బిల్లు వస్తే నేడు రూ. 1000 వస్తోంది. ఇది జగన్ మార్క్. టీడీపీ 5 ఏళ్లలో ఒక్కసారీ కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి జగన్ రెడ్డి ప్రజలపై రూ. 64 వేల కోట్ల భారం మోపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ఇస్తాం. రూ. 60 ఉన్న మద్యం బాటిల్ ను జగన్ రూ. 200లకు పెంచాడు. నాసిరకం బ్రాండ్లతో 30 లక్షల మందికి ఆరోగ్యం పాడై 30 వేల మంది చనిపోయినా జగన్ రెడ్డికి ధనదాహం తీరలేదు. రాబోయే రోజుల్లో తక్కువ ధరకే నాణ్యమైన మద్యం విక్రయిస్తాం. టీడీపీ హయాంలో రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులతో 6 లక్షల మందికి ఉద్యోగాలిచ్చాం. 11 డీఎస్సీలు నిర్వహించి 1.50 వేల మందికి టీచర్ ఉద్యోగాలిచ్చాం. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలి. నాడు ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు కిలోల లెక్కల కొనాల్సి వస్తోంది. నేడు ట్రాక్టర్ ఇసుక రూ. 5 వేలు. ఈ డబ్బంతా ఎవరికి వెళ్తోంది? ఇసుక దొంగలు ఖబడ్దార్



జాగ్రత్త. ఒక్క గ్రామంలో కూడా డ్రైనేజీ కట్టకపోవటం జగన్ మార్క్ టీడీపీ హయాంలో 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం, ఇది నా మార్క్. నేడు ఎక్కడైనా రోడ్లు బాగున్నాయా? అన్ని రోడ్లు గుంతలు పెట్టడమే జగన్ మార్క్ అన్నారు.

**దళితులను చంపి డోర్ డెలివరీ చేయడమే జగన్ మార్క్**

దళితుల్ని చంపి డోర్ డెలివరి చేయటమే జగన్ పాలన మార్క్, దళితుల్ని లోక్ సభ స్పీకర్ చేయటం టీడీపీ మార్క్. ప్రతి నెలా సక్రమంగా జీతాలివ్వలేకపోవటం జగన్ మార్క్, 43 శాతం పిట్ మెంట్ ఇవ్వటం టీడీపీ మార్క్. అన్ని వర్గాలకు అన్యాయం చేయటమే జగన్ పాలన మార్క్, అన్ని వర్గాలకు మేలు చేయటమే టీడీపీ మార్క్. ప్రభుత్వాలు ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావాలి,

కానీ నేడు పాలకులే సమస్యగా మారారు. ప్రభుత్వమే ప్రజల పట్ల శాపంగా మారింది. మద్యనిషేధం చేస్తేనే ఓట్లడగడుతా అన్నాడు చేశాడా? మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్ల అప్పులు తెచ్చారు. ఆడబిడ్డలు జగన్ కి ఓటేసే పరిస్థితి లేదు. తాను అర్జునుడినంటూ జగన్ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నాడు. ఆయన అర్జునుడు కాదు బస్మాసురుడు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా ఈ బస్మాసురుడికి బుద్ధి చెప్పాలి.

# సుపరిపాలన అందించాం

● కఠినమైన పరిస్థితుల మధ్య అధికారంలోకి వచ్చాం ● కరోనాతో మూడేళ్లలో రాష్ట్రం రూ.66,116 కోట్లు నష్టపోయింది ● విభజన కారణంగా ఏటా రూ.13 వేలకోట్లు నష్టం ● రూ.4.12 లక్షల కోట్ల అప్పులతో మన ప్రయాణం ప్రారంభించాం ● గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నోరు తెరిస్తే చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నానని అంటారని, అనుభవం అనేది రాష్ట్రాలకు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, ఏ అనుభవం లేకుండానే రాష్ట్రానికి సుపరిపాలన అందించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సీఎం జగన్ ప్రసంగిస్తూ గత 57 నెలల్లో జరిగిన మంచిని ప్రస్తావిస్తూనే చంద్రబాబు తీరను ఎండగట్టారు. ఇప్పటివరకు ఐదు బడ్జెట్ లు ప్రవేశపెట్టాం. ఇదే బడ్జెట్ కు మరిన్ని మెరుగులతో వచ్చే ప్రభుత్వంలో పెట్టుకుందాం. 2024 జూన్ లో మన ప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నాయి. కఠినమైన పరిస్థితుల మధ్య అధికారంలోకి వచ్చాం. ఇప్పటివరకు ఐదు ప్రజా బడ్జెట్లు ప్రవేశపెట్టాం. కరోనా కారణంగా ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగాయి. గత ఐదేళ్లలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. కరోనా తో మూడేళ్లలో రాష్ట్రం రూ. 66,116 కోట్లు నష్టపోయింది. కరోనా వల్ల ఇతర రాష్ట్రాలు కూడా బాగా నష్టపోయాయి. మన దేశంలోని చాలా రాష్ట్రాలను ఈ పరిస్థితులు కుదిపేశాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోయాయి. 2015-19 మధ్య కేంద్రం ఇచ్చిన పన్నుల వాటా 35 శాతం. ఈ ఐదేళ్లలో కేంద్రం ఇచ్చిన పన్నుల వాటా 31.5 శాతమే. ప్రతి ఏటా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తగ్గుతూ వచ్చాయి. గత ప్రభుత్వ విధానాల కారణంగా విద్య, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి కీలక రంగాలు కుదేలయ్యాయి. రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి రైతులను చంద్రబాబు మోసం చేశారు. ఐదేళ్లలో రూ. 15 వేల కోట్లు కూడా చంద్రబాబు రైతులకు ఇవ్వలేదు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. ప్రతి రాష్ట్రానికి ఒక ఎకనమిక్ పవర్ హౌస్ ఉండాలి. అలాంటి పవర్ హౌస్ లేకపోతే రాష్ట్ర ఆదాయాలు ఎప్పటికీ పెరగవు. ఉమ్మడి ఆస్తిగా నిర్మించుకున్న హైదరాబాద్ ను కోల్పోయాం. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పటికీ రెవెన్యూ లోటు వెంటాడుతోంది. అందుకోసమే విశాఖ గురించి పదేపదే చెప్తున్నా విభజన కారణంగా రాష్ట్రం ఏటా రూ. 13 వేలకోట్లు నష్టపోతున్నాం. లక్షా 30 వేల కోట్లు అదనపు ఆదాయాన్ని కోల్పోయాం. మనకు ఆ వెసులుబాటు లేకుండా చేశారు. కనీసం చట్టంలోనూ ఆ వెసులుబాటు కల్పించలేదు. అందుకే కేంద్రంలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రావొద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. 57 నెలల మన ప్రయాణంలో ఎక్కడా అవినీతికి తావివ్వలేదు. లంచాలు, వివక్ష లేకుండా పారదర్శక పాలన చేశాం. ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి రూపాయి ప్రజలకు చేరుతోంది. రూ. 2 లక్షల 55 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులేస్తున్నారు. నాన్ డీబీటీ ద్వారా రూ. లక్షా 76 వేల కోట్లు అందించాం. ఎల్లో మీడియా ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్తోంది. ఇలాంటి వారిపై మనం యుద్ధం చేస్తున్నాం. చంద్రబాబు హయాంలో కంటే అభివృద్ధి కోసం మేం అదనంగా ఖర్చు చేస్తున్నాం. చంద్రబాబు హయాంలో ఏడాదికి సగటున రూ. 15,227 కోట్లు ఖర్చు చేస్తే మా హయాంలో ఏడాదికి రూ. 17,757 కోట్లు ఖర్చు చేశాం. అప్పులపై ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది. ఎక్కువ అప్పులు చేశామని అబద్ధాల బ్యాచ్ ప్రచారం చేస్తోంది.

## వైసీపీ ఎర్ర చందనం మాఫియా దారుణాలకు పరాకాష్ట

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నమయ్య జిల్లాలో ఎర్ర చందనం స్మగ్లర్లను అడ్డుకున్న టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ గణేశ్ ఆ ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఎర్రచందనం స్మగ్లర్లు తమ వాహనంతో కానిస్టేబుల్ గణేశ్ ను ఢీకొట్టారు. ఆసుపత్రికి తరలిస్తుండగా కానిస్టేబుల్ గణేశ్ మృతి చెందాడు. ఈ ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ భగ్గుమన్నారు. అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై మెరుపుదాడులకు పాల్పడి, కానిస్టేబుల్ గణేశ్ ని చంపేయటం రాష్ట్రంలో వైసీపీ ఎర్ర చందనం మాఫియా దారుణాలకు పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. జగన్ పాలన ఎర్రచందనం స్మగ్లర్ల పాలిట స్వర్ణయుగమైంది. పుంగనూరు వీరప్పన్ పెద్దిరెడ్డి, అంతర్జాతీయ స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి ప్లానింగ్ తో వైసీపీ ఎర్ర చందనం మాఫియా అవతారం ఎత్తింది. ఎర్రచందనం స్మగ్లర్లను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన జగన్ ఎర్ర చందనం స్మగ్లింగ్ కి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశాడు. అడ్డొచ్చిన పోలీసుల్ని వైసీపీ ఎర్ర చందనం మాఫియా చంపేస్తోంది. టాస్క్ ఫోర్స్ పోలీసు వాహనాలనే ఢీకొట్టి కానిస్టేబుల్ని చంపేశారంటే సర్కారీ పెద్దల అండదండలతో ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విధినిర్వహణలో పాలకుల మాఫియాకి బలైన కానిస్టేబుల్ గణేశ్ కి నివాళులు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గణేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. గణేశ్ ని అత్యంత కిరాతకంగా చంపేసిన ఎర్ర చందనం మాఫియాను కఠినంగా శిక్షించాలని నారా లోకేశ్ డిమాండ్ చేశారు.

# బీజేపీకి పెరిగిన ప్రజాదరణ

● లీగల్ సెల్ను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు ● భారతీయ జనతాపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ● బిజెపి కార్యాలయంలో రాష్ట్ర లీగల్ సమావేశం ● లీగల్ సెల్ ప్రారంభ సమావేశం పాల్గొని దిశానిర్దేశం చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.రెండు నెలల్లో మనం ఎన్నికలను ఎదుర్కోబోతున్నామని, అన్ని స్థాయిల్లో క్యాడర్ ను ఇందుకు సన్నాహం చేయాలని కోరారు. ప్రతి పార్లమెంట్ నియోజక వర్గంలో కార్యాలయాలు ఏర్పాటు చేశామని, ఈ ఎన్నికలు లో బీజేపీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పొత్తు మీద నిర్ణయం అనేది కేంద్ర పెద్దలు నిర్ణయం చేస్తారని, వారి ఆదేశాలు వచ్చే వరకు బీజేపీ బలోపేతం చెందేలా ప్రతి కార్యకర్త నిబద్ధతతో ఎన్నికల లోపని చేసేవిధంగా తయారు గా ఉంటామన్నారు. పార్టీలో లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపే విధంగా పార్టీ అండగా నిలుస్తుంది. వచ్చే ఎన్నికలలో లీగల్ సెల్ ఏ విధంగా పని చేయాలనే దానిపై చర్చిస్తున్నాం. అన్ని జిల్లాల్లో లీగల్ సెల్ టీంలను ఇప్పటికే నియమించాం. వారందరితో ఈరోజు ఈ సమావేశంలో మాట్లాడి దిశానిర్దేశం చేస్తాం. సర్పంచ్ లకు ఇచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించింది. గ్రామీణాభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఇస్తే వాటిని కూడా సొంత ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది. దీనిపై రాష్ట్ర బీజేపీ కూడా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. టీడీపీ వైసీపీ తో పాటు జనసేన సర్పంచ్ లు కూడా బీజేపీ ఆందోళనకు మద్దతు పలికారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా ఒక కమిటీని రాష్ట్రానికి పంపారు. కేంద్రం గ్రామాలకు ఇచ్చిన నిధులు, ఉపాధి హామీ కోసం వచ్చిన నిధులను దారి మళ్లించినట్లు కమిటీ నిర్ధారించింది. వైసీపీ పాలనలో గ్రామాలలో అభివృద్ధి అనేది కానరాకుండా పోయింది. అనేక మంది సర్పంచ్ లు సొంత డబ్బుతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేశారు. వారికి బిల్లులు కూడా జగన్ చెల్లించకపోవడంతో పలువురు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితి, తాగునీటి వసతి లేక సర్పంచ్ లు సీఎంను నిలదీసే పరిస్థితి. ముఖ్యమంత్రి స్పందించకపోవడంతో సర్పంచ్ లు ఆవేదన వెలిబుచ్చేందుకు ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. అక్కడ సర్పంచ్ లను అరెస్టులు చేయడం వైసీపీ ప్రభుత్వ నియంతృత్వాన్ని తెలియ చేస్తుంది. సర్పంచ్ ల ఆందోళనకు, ఆవేదనకు బీజేపీ మద్దతుగా ఉంటుంది. పొత్తులు ఎలా ఉన్నప్పటికీ బీజేపీని సంస్థాగతంగా ముందుకు తీసుకెళతామన్నారు.

సమావేశానికి లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించారు. లీగల్ సెల్ ఇంఛార్జి పాకా వెంకట సత్యనారాయణ, కో కన్వీనర్ లు అజయ్ కుమార్, మల్లిఖార్జున మూర్తి,ఇస్రాయిల్ వేదిక ను అలంకరించారు. సమావేశం లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

శాస్త్రసాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. అంతర్జాల వలతో మనుషుల మధ్య దూరాలు సమసిపోయాలి. దేశాల సరిహద్దులు భౌతిక కంచెలుగా తెల్లబోతున్నాయి. స్మార్ట్ ఈ-సేవలు ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చాయి. వసుధైక కుటుంబంలో కుల మతాలు సమసిపోతున్నాయి. ప్రపంచంలో 12 ముఖ్య మతాలు ఉన్నాయి. ఇండియాలో 3000లకు పైగా కులాలు, 19,500లకు పైగా భాషలు/యాసలు ఉన్నాయి. ఇలాంటి సందర్భంలో 'భిన్నత్వంలో ఏకత్వం' సాధిస్తేనే విశ్వమానవాళి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని అర్థం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది. అంతర్జాతీయ స్థాయిలో కొంత మేరకు మతసామరస్యం నెలకొని ఉంది. భారత జాతిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, ఉద్యోగఉపాధి లాంటి అన్ని రంగాల్లో స్థానిక స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కులాల కుళ్ళు కుతంత్రాలు మరియు మతం మంటలు వికృత రూపం దాల్చుతూ నిత్యకృత్యాలుగా సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా మతసామరస్యం అందని ద్రాక్షే అవుతున్నది. పరమత సహనం నేతిబీరలో నెయ్యి చందంగా మారింది. స్వార్థంతో కులమతాలకు ఆజ్యం పోస్తూ దేశద్రోహులు గుంటనక్కల్లా మన చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. 'నా కోసం, నా వారి కోసం, నా కులం వారి కోసం, నా మతస్తుల కోసం' అనే నినాదాలు ప్రజల మధ్య అగాధాలను పెంచుతూ, శాంతికి విఘాతాలుగా నిలుస్తున్నాయి.

ప్రపంచ ప్రజల మధ్య మతసామరస్య సద్భావనల ఆవశ్యకతను మరియు దాని

## మతం మాటున మానవత్వం హత్య

ప్రయోజనాలను వివరించే వేదికగా ప్రతియేటా ఫిబ్రవరి 01 నుంచి 07 వరకు ఐక్యరాజ్యసమితి పిలుపుతో 'ప్రపంచ మతసామరస్య సద్భావన వారోత్సవాలు' ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచంలో నెలకొన్న వివిధ మతాలు, కులాలు, నమ్మకాలు, విశ్వాసాలను పరస్పర అవగాహనతో అర్థం చేసుకొని ప్రజల మధ్య పరమత సహనం పాటిస్తూ దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలను శాంతి సందేశ వితరణ కేంద్రాలుగా మానవాళిని ఏకతాటిపై నిలిపేలా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందనే విషయాన్ని గుర్తు చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని ఐరాస సూచిస్తున్నది. 2010లో జోర్డన్ రాజు అబ్దుల్ల - 2 ప్రతిపాదన ఆధారంగా ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 2012 నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి మొదటి వారం (1 - 7) రోజులు 'ప్రపంచ మతసామరస్య సద్భావన వారం(వరల్డ్ ఇంటర్‌ఫెయిత్ హార్మోనీ వీక్)' నిర్వహించుట ప్రతియేటా సభ్య దేశాలలో జరుగుతోంది.

ప్రేమించే హృదయంలో భగవంతునిలో చూస్తూ, పరమత సహనం వహిస్తూ, ఇతరుల విశ్వాసాలను గౌరవిస్తూ, ఇరుగు పొరుగును గౌరవించడంలోనే సమాజంలో శాంతి నెలకొంటుందనే విషయాన్ని అన్ని మత బోధనలు ప్రచారం చేస్తున్నాయని అర్థం చేసుకోవాలి. ఆస్తికులు, నాస్తికులు మనుషులే అని సాగరమంత సహనంలో జీవిస్తేనే మానవ ప్రగతి, ప్రపంచశాంతి సాధ్యమని తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక మతాలు, గ్రూపులు, సంస్థలు పరమత సహనానికి పరీక్షలు పెడుతూ స్వార్థ పూరితంగా మనుషుల మధ్య మంటలు రాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలుసు కోవాలి. వివిధ మతాల మధ్య పరస్పర సహకారం, శాంతి స్థాపన, సహనశీలత, విశ్వాసాల అవగాహన లాంటి సద్భావనలు నేడు అత్యవసరాలుగా కనిపిస్తున్నాయి. కరోనా కల్లోలంలో మానవాళి సామాజిక దూరాలు పాటిస్తూ, మానసికంగా ఏకం కావడం కూడా చూశాం. కులమతాలకు అతీతంగా మానవత్వ వెల్లివిరిసింది. పలు సంఘాల మధ్య పరస్పర సహకారం వికసించింది. మానవత్వమే మతమని, మనుషులంతా ఒకటే అని భావించని ఎడల మన గోతిని మనమే తవ్వుకున్న వారం అవుతామని మరువరాదు. మత గ్రంథాలన్నీ మంచితనాన్ని, మానవత్వాన్ని ప్రభోదిస్తున్నాయి. మతాన్ని ఆయుధంగా మలిచి మానవత్వాన్ని హత్య చేయరాదు. ఓర్పు, సహనం, క్షమ, శాంతి, దయ, కరుణ నిండిన మనసులు దేవుడు కొలువున్న కోవెలలుగా నిలుస్తాయి. చెడును తిరస్కరిస్తూ, మంచి జీర్ణించుకోవడమే స్వర్గతుల్య సమాజ స్థాపనకు పునాది అని మసులుకుందాం.

శాంతియుత సహజీవనమే భారతదేశ విజయ మంత్రం కావాలి. అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్, మాతా అమృతానందమయి, షిర్డీ సాయి, ఏసుదాస్ లాంటి మహానుభావులు సర్వమత సహనశీలురుగా మన ముందు నిలిచారు. ఏసుదాస్ ద్వారా అయ్యప్ప గీతాలు, బిస్మిల్లా ఖాన్ షెహనాయ్ ద్వారా కాశీ విశ్వనాథుడి మేల్కొలుపు, సర్వమత రూపంగా అబ్దుల్ కలాం, శ్రీరంగం ఆలయంలో షేక్ చినమౌలానా నాదస్వరం, తిరుమల వెంకన్న 2వ భార్య బీబీ నాంచారమ్మ పరమత స్త్రీ, సేవామూర్తి పుట్టపర్తి సాయి, పీరీల పండుగలో హిందూ భక్తులు, ఉర్సు/షరీఫ్‌ల్లో హిందూ పూజలు లాంటివి భారతీయ ప్రత్యేకతలుగా నిలుస్తున్నాయి. దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం/జైల్ సింగ్/ఫక్రుద్దీన్ అలీ అహ్మద్/జాకీర్ హుసేన్‌లు భారతీయ మతసామరస్యానికి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

మన మత బోధనలను ఒంటపట్టించుకొని, పరమతాలను గౌరవిస్తూ మానవత్వంతో సద్భావన కలిగి జీవించడమే ప్రపంచశాంతికి కారణమని అవగాహనతో నడుచుకుందాం. అందరిలో ఒకే రక్తం ప్రవహిస్తోందని సోదర భావంతో ముందుకు సాగుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అందెశ్రీకి అపూర్వ గౌరవం

- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ
- అందెశ్రీ అందలమెక్కించిన ప్రభుత్వం
- ఎంతో కాలంగా ఎదురుచూసిన గీతానికి గుర్తింపు
- తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన జానపదం
- తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పాటలు
- విప్లవ గీతాలు, ఆవేదన భరితాలు, బలిదానాల నేపథ్యాలు
- కవులు, కళాకారులు ఉద్యమంలో కీలక పాత్ర
- కవులను గుర్తించి, అందెశ్రీని కీర్తించిన ప్రభుత్వం
- భావితరాలకు అందెశ్రీ పాట ఆదర్శం
- తెలంగాణ సాహిత్యానికి విశేష గౌరవం



విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన పాటకు గుర్తింపు లభించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి విడత మలి విడత ఉద్యమాలలో ఎన్నో పాటలు, ఎన్నెన్నో ఆలోచనలు, మరెన్నో త్యాగాలు చేసింది తెలంగాణ నేల. నిజాం నిరంకుశ పాలన పై సమర శంఖం మ్రోగించిన చరిత్ర తెలంగాణది. రజాకర్ల ఆగడాలపై ఎలుగెత్తి చాటిన చరిత్ర పాటది. తెలంగాణ సాయుధ పోరాటంలో సైతం తెలంగాణ రక్తతర్పణ నేలలు ఎన్నో బలిదానాలు నిజామోడి నిరంకుశ పాలనకు రజాకార్ల ఆకృత్యాలకు ఎదురొడ్డి పోరా పోరాడిన చరిత్ర తెలంగాణది. 1969లో సమైక్యాంధ్ర ప్రభుత్వం 369మంది విద్యార్థి యువకులను పొట్టన పెట్టుకుంది. 2001 నుంచి ప్రారంభమైన మలిదశ ఉద్యమంలో బలిపీఠమెక్కిన తెలంగాణ అభిమానం ఊళ్లకు ఊల్లె బలిపీఠమెక్కడం వల్లకాడులయ్యాయి. విషాద గీతాలు విలపించాయి. పాటలు ఎతలయి గుండె గుండెకు ప్రవహించాయి. 1956 రాష్ట్రావతరణ తర్వాత పెద్ద మనుషుల ఒప్పందం' లోఅనేకాంశాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. తెలంగాణ విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక నిర్లక్ష్యానికి గురియైంది. సొంతనేల పై తెలంగాణ పౌరులు తెలంగాణ వాళ్ళు ద్వితీయ శ్రేణి పౌరులయ్యారు. సంస్కృతిని ఆచారాలను హేళన చేయడం, అసహనపు వ్యాఖ్యలు చేయడం.

60 ఏళ్ల కొట్లాట మూడు తరాల ఉద్యమం చివరకు తెలంగాణ ఏర్పాటు. 1969లో ప్రారంభమైన తొలి విడత పోరాటంలో 369 మంది పోలీసుల తూటాలకు బలికాగా ఉద్యమం పడిపోయింది. మలివిడత పోరాటంలో భాగంగా తెలంగాణ ఉద్యమం పడిలేచిన కడలి తరంగం తెలంగాణ రాష్ట్ర నినాదంగా ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగేంత వరకు నిరంతరం శాంతియుతంగా గాంధీ మార్గంలో కొనసాగింది. 2009 డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటు అనంతరం 23వ తేదీన రాష్ట్ర ఏర్పాటును వెనక్కి తీసుకోవడం తదుపరి జరిగిన పరిణామాలలో తెలంగాణ సమాజాన్ని ఏకం చేసేందుకు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడింది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచనతో టీజేఏసీ చైర్మన్ గా ప్రొఫెసర్ కోదండరాం టీజేఏసీ నాయకత్వంలో పార్టీలకు సంస్థలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే ఏకైక ఏజెండాగా ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని విస్తరించడంలో భాగంగా తెలంగాణ ధూంధాంలు గల్లి గల్లి లో ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది జానపదం. తెలంగాణ నేలలో గొప్ప పాటలు వచ్చాయి. ఇంకా గొప్ప పాటలు చాలా వున్నాయి. తెలంగాణ పాటలకు పట్టం కట్టిన కవిగాయకులు చాలా మంది ఉన్నారు. అందులో ప్రధానంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాట రాసిన అందెశ్రీ పాట మలివిడత ఉద్యమంలో రాష్ట్ర గీతంగా నిలిచింది.

చూడు తెలంగాణ బతుకు గాయాల వీణ, తలమీద చుట్టా బుట్ట, పల్లె నీకు వందనాలమ్మ, జై బోలో తెలంగాణ, కాలం కరవాలం, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు లాంటి గొప్ప పాటలను సైతం రచించిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉన్నాడు.జయ జయహే తెలంగాణ అనునది తెలంగాణ రాష్ట్ర గీతం. తెలంగాణ చరిత్ర, వర్తమానాలను బొమ్మగట్టి.. భవిష్యత్తుపై అంతులేని విశ్వాసాన్ని ప్రకటించింది ఈ గీతం. గేయ రచయిత అందెశ్రీ స్వగ్రామం పూర్వ వరంగల్ జిల్లా జనగామ సమీపంలోని రేబర్తి గ్రామం. రాష్ట్ర ఏర్పడిన తర్వాత పదేళ్ల తర్వాత ఆ పాటకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి రాష్ట్ర గీతంగా ప్రకటించారు. ప్రజా గాయకుడు గద్దర్ సైతం తెలంగాణ ఉద్యమానికి పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా... అంటూ రాసిన గీతం ఉద్యమానికి ఎంతో తోడ్పడింది.

వరవరరావు, బి. నర్సింగరావు, గూడ అంజన్న, వరంగల్ శ్రీనివాస్, దేశపతి శ్రీనివాస్, రసమయి బాలకిషన్, భూపాల్, దాసరాజు రామారావు, ఎన్నార్, అంబటి ఎంకన్న, అంతర్పుల నాగరాజు, దరువు అంజన్న, దరువు ఎల్లన్న, ఏపూరి సోమన్న, నలిగంటి శరత్, చీకోడు నర్సింలు మొదలైన వారు లెక్కకు మించి వున్నారు. వారందరికీ ఊటకించని కవిగాయకులకు వినమ్రంగా నమస్కరిస్తరిస్తూ తెలంగాణ సమాజాన్ని నడిపించే ఉద్యమ తీవ్రతను బట్టి పాట పుట్టింది. ఉద్యమ కాలాన్ని తన పల్లవుల్లో, చరణాల్లో పొందుపరుచుకొని భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశనం చేసే దిక్సూచి అనడంలో ఎలాంటి సందేహం లేదు డాక్టర్ సిద్దెంకి యాదగిరి తెలంగాణ కదిలే కాలం తలపై అగ్గికుంపటి. చరిత్ర గాయాలు. వలపోత గేయాలు. పొడిచే పొద్దును ముద్దాడే పోరు జెండా. ఆనాటి నుండి నేటి వరకు అదే ప్రత్యేకత. రాజరిక పాలన అంతమయ్యే సమయంలో నిరంతర ఉద్యమాలు జరిగాయి. ఉద్యమ సమయంలో పాట అగ్నికి ఆజ్యంలా తోడైంది. ఉద్యమాన్ని ఆద్యంతం పాట ఒడిసిపట్టుకుంది. తెలంగాణ నేల తెగింపును ప్రసవించినట్లు పాట గొంతెత్తిన ఆర్తనాదం. ఆక్రోశగానం. ఉద్వేగభరితం. కరువొచ్చినా పాట. కన్నీళ్ళు వచ్చినా పాట. కష్టాలు బతుకు మీద పొంగి పొరిలినా, నష్టాలు నట్టేట ముంచినా, సంబరాలు అంబరాన్ని తాకినా పాట. బతుకు కదలిక మీద పాటవాలని పరిస్థితిలేదు. పాట కిరణాలు ప్రసరించని ఉద్యమాన్ని ఊహించడం అతి కష్టం. సాంఘిక సమకాలీన పరిస్థితుల పరిమళాన్ని వీస్తుంది. సమాజాన్నీ దృశ్యీకరిస్తూనే శ్రావ్యంగా పండిత పామర జనరంజకంగా మనసులోకి ఇంకిపోతుంది. వస్తు వైవిధ్యం, విశ్లేషణ ద్వారా తెలంగాణ ఉద్యమ పరిణామక్రమం, పోరాట చరిత్ర, వికాసాలు ఎన్నో అంశాలను వివిధ కోణాల్లో విశ్లేషించి వర్తమాన భవిష్యత్తులకు తెలియజేస్తుంది. ఎన్నో ప్రక్రియలు సాహిత్యంలో ఉన్నప్పటికీ పాట చాలా సులువుగా త్వరగా స్పందింపజేస్తుంది. ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేస్తుంది. అందువల్ల ఉద్యమ గీతాల్లోని తెలంగాణ అస్థిత్వాన్ని సమగ్రంగా విశ్లేషించ గలుగుతుంది. అడుగడుగున వివక్షకు గురిచేస్తున్న ఆంధ్రవాళ్లను, వాళ్ల చర్యలను ప్రతిఘటించటిన ఉద్యమం. ఈ ఉద్యమంలో ఫైరింగ్ ఆర్డర్ వల్ల 1969లో 369 మంది విద్యార్థి యువజనులు అమరులయ్యారు. బహుశ తెలంగాణ యింతటి ఘోర విపత్తు అప్పటి వరకు ప్రపంచ చరిత్రలో ఎపుడు, ఎక్కడా జరుగలేదు. 1969 ఉద్యమం వల్ల ప్రపంచ సమాజానికి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష తెలిపింది అమరత్వం.

**వీరులకు కాణాచిరా! తెలంగాణ**
**ధీరులకు మొగసాలరా కదనాన శత్రువుల కుత్తుకల కవలీల నుత్తరించిన బలోన్మత్తులేలిన నేల**
**వీరులకు కాణాచిరా! తెలంగాణ ధీరులకు మొగసాలరా!** అంటూ ప్రేరణ నింపిన గీతాన్ని రాసింది రావెల్లి వెంకట చిన రామారావు. భాషపై పెత్తనం చేయడం లాంటి అంశాలు అవిశ్వానికి ఆజ్యం పోసింది. ఆనాటి ప్రభుత్వ నిర్బంధం వల్ల "ఎవరో" ఇది నా తెలంగాణ సంజీవదీవిరా ఇది నా తెలంగాణ పుణ్యాల దేవిరా ఇది నా తెలంగాణ పీయూష వాణిరా ఇది నా తెలంగాణ రుద్రమ్మ రాణిరా "లేవరా సోదరా! లేవవే సోదరీ" "అమ్మా! ఇక నన్నాపకు!!" అంటూ ఉవ్వెత్తుగా ఎగసిన పాటలు ఇంకా ఎన్నో వున్నాయి. 369

**జయజయహే తెలంగాణ.. జయజయహే తెలంగాణ జననీ**
**జయకేతనం ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం తరతరాల**
**చరితగల తల్లీ నీరాజనం పది జిల్లల నీ పిల్లలు ప్రణమిల్లిన శు**
**భతరుణం జై తెలంగాణ! జైజై తెలంగాణ!!**

**పోతనదీ పురిటిగడ్డ రుద్రమదీ వీరగడ్డ గండరగండడు కొమురం**
**భీముడే నీ బిడ్డ కాకతీయ కళాప్రభల కాంతి రేఖ రామప్ప గోలుకొండ**
**నవాబుల గొప్ప వెలుగె చార్మినార్ జై తెలంగాణ! జైజై తెలంగాణ!!**

**జానపద జనజీవన జావళీలు జాలువార జాతిని జాగృతపరిచే గీతాల**
**జనజాతర వేలకొలదిగా వీరులు నేలకొరిగిపోతేనేమి తరుగనిదీ**
**నీత్యాగం మరువనదీ శ్రమ యాగం జై తెలంగాణ! జైజై తెలంగాణ!!**

**సిరివెలుగులు విరజిమ్మే సింగరేణి బంగారం అణువణువున ఖనిజాలే**
**నీ తనువుకు సింగారం సహజమైన వనసంపద సక్కనైన పువ్వుల**
**పొద సిరులు పండె సారమున్న మాగాణియె కద నీ ఎద జై తెలంగాణ!**
**జైజై తెలంగాణ!!**

**గోదావరి కృష్ణమ్మలు తల్లీ నిను తడుపంగ పచ్చని మా నేలల్లో పసిడి**
**సిరులు కురవంగ సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగ ఉండాలి**
**ప్రత్యేక రాష్టాన ప్రజల కలలు పండాలి జై తెలంగాణ! జైజై తెలంగాణ!**
**! జై తెలంగాణ! జైజై తెలంగాణ**

మంది విద్యార్థి యువకులు అమరుల య్యారు. ప్రపంచ వ్యాప్తంగా పెల్లుబుకిన నిరసనలు. ఎస్వీ సత్యనారాయణ, జి. రమేష్, రుక్నుద్దీన్ లాంటి వాళ్లు కావలిసినన్ని రాసారు. అప్పటి ప్రభుత్వం యొక్క నిర్బంధం వల్ల వాళ్లు ఎవరో అను పేరిట కరపత్రం తీశారు. అనుముల శ్రీహరి, ఎస్వీ సత్యనారాయ, రుక్నుద్దీన్, జి. రమేష్ మొదలైన వారు గేయరచయితలు.

స్థానముందో పాటకు అంతే స్థానముంటుంది. తెలంగాణ పాటలకు పట్టం కట్టిన కవిగాయకులు చాలా మంది ఉన్నారు. వరవరరావు, బి. నర్సింగరావు, దేశపతి శ్రీనివాస్, రసమయి బాలకిషన్, భూపాల్, దాసరాజు రామారావు, ఎన్నార్, అంబటి ఎంకన్న, అంతడుపుల నాగరాజు, నలిగంటి శరత్, చీకోడు నర్సింలు మొదలైన వారు లెక్కకు మించి వున్నారు. వారందరికీ ఊటకించని కవిగాయకులకు గొప్ప గౌరవం ఉంది.

తెలంగాణ సమాజాన్ని నడిపించే ఉద్యమ తీవ్రతను బట్టి పాట పుట్టింది. ఉద్యమ కాలాన్ని తన పల్లవుల్లో, చరణాల్లో పొందుపరుచుకొని భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశనం చేసే దిక్సూచి అనడంలో ఎలాంటి సందేహం లేదు. మలిదశ తెలంగాణ ఉద్యమం: 1996 ఢిల్లీ ఎర్రకోట నుండి ప్రధాని దేవేగౌడ కొత్తగా మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించేసరికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం బీజం పడింది. తెలంగాణ జనసభ లాంటి సాంస్కృతిక సంస్థలు బలోపేతమయ్యాయి. వరంగల్ లో ప్రజా సమితి సదస్సు నందు 1996 నవంబర్ 1న 'తెలంగాణ రైటర్స్'కవుల కళాకారుల సమావేశం నిర్వహించారు. 1997లో బెల్లి లలిత హత్య, 1998లో గద్దర్ పై తూటా మరింత ఆలోచన పెరిగింది. కవులలో కళాకారులలో కసిని పెంచింది. 1999 జనవరి 11న నందిని సిధారెడ్డి, వేణు సంకోజుల ఆధ్వర్యంలో తెలంగాణ రచయితల వేదిక ఏర్పాటు అయ్యింది. అప్పట్టాక నివురుగప్పిన నిప్పొలె ఉన్న రాజకీయ తెలంగాణ రావడంతో 2001లో తెలంగాణ రాజకీయ ప్రవేశం రగుల్కొంది. తెలంగాణ ప్రజలు రోమరోమాన అక్షరాల పటుత్వాన్నే కాదు అస్థిత్వాన్ని నింపుకున్నారు. రాష్ట్ర గీతంగా ఆలపించిన పాట. ఈ పాట తెలంగాణ విముక్తి గీతాల్లో తలమానికమైంది. ఏ సభ ప్రారంభానికి ముందు ఈ పాటను పాడటం ఆనవాయితీ అయింది. దగాపడ్డ తెలంగాణ దండు కదిలినాదో దండోరా మోగినాదో(నిసార్), ఆడుదాం దప్పుల దరువేయరా(మిత్ర), పోరు సాగుతుంది కొడుకా(ఏపూరి సోమన్న), "కొమ్మలల్లో కోకిలమ్మ పాట పాడుతున్నది జై తెలంగాణ అన్నది"(గిద్దె రాంనర్సయ్య), ఎవడబ్బ సొమ్మానికొస్తిరి మావూరి కొస్తిరి(రాంచందర్ భీం వంశీ) "తరగని సంపదున్నా నా తెలంగాణ" మాట్ల తిరుపతి వీరులను తలుచుకుంటూ విలపించిన పాటలు జోహారులు... జోహారులు... అమరులకు జోహార్... వీరులకు జోహార్... మావుల్ల రేవుల్లా... మట్టి పొత్తిల్లలా... పువ్వ పువ్వన తీరు... అమరులుంటారు"అని నందిని సిధారెడ్డి నిర్బంధ కాలంలో కోమల్ పేరున రాసారు."వీరుల్లారా! వీర వనితల్లారా!! అమ్మ రుణంకై రణంలో ఒరిగినారా" యశ్ పాల్ రచించారు. "మీ త్యాగాల తెలంగాణ జెండా ఎత్తుకున్నమో విద్యార్థి వీరులారా" (దయా నర్సింగ్)

"వీరులార వందనం విద్యార్థి అమరులారా వందనం పాదాలకు (దరువు ఎల్లన్న) అద్భుతంగా రాసిన విద్యార్థుల మీద ఇంత మంచి గేయం ప్రపంచ సాహిత్యంలో కూడా దొరుకదంటే అతిశయోక్తి కాదేమో. విద్యార్థులు చనిపోయిన స్మృతుల్ని పేర్కొంటూ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, గురువులు పడే బాధ వర్ణన అత్యున్నతం. కరుణ రసం ఒలికించి కదిలించిన పాటలు కూడా చాలా వచ్చాయి. అందులో ప్రధానంగా మిట్టపల్లి సురేందర్ రాసిన "రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా! / రాగబంధం విలువు నీకు తెలియునురా!!" అని గుండెకోతల బాధల్ని నూరిపోశాడు. "ఉస్మానియా క్యాంపస్లో ఉదయించిన కిరణమా(అభినయ శ్రీనివాస్), నా తల్లి తెలంగాణ ఉయ్యాలో ఉయ్యాల (నలిగంటి శరత్), వందనాలు వందనాలమ్మో తెలంగాణ తల్లి నీకు(అంబటి వెంకన్న), తెలంగాణ వచ్చేదాక తెగించి కొట్లాడుడే(సుందిల్ల రాజన్న), తెలంగాణ చెరువు తీరు, అలుగు దుంకి పారు పదునైన మాట జోరు(జయశంకర్ సారు గురించి దేశపతి శ్రీనివాస్) నాలుగు కోట్ల ప్రజల అరువైయేల్ల తీరని ఆకాంక్ష 2014 జూన్ 2న పార్లమెంటరీ సాక్షిగా జాతీయ పవిత్ర గ్రంథం రాజ్యాంగం ప్రకారం ప్రమాణపూర్వకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం అయ్యాయి. తెలంగాణ జీవితమంటే అణచబడిన సమాజం. "ఎక్కడైతే అణచివేతకు ఉంటుందో అక్కడే పోరాటం షురువైతది" అని డా. బి.ఆర్. అంబేద్కర్ అన్నట్లు ఒక బంతిని ఎంత బలంగా నేలకు కొడితే అంతే బలంగా పాట పైకిలేసినట్లు పాట హద్దుల్ని చెరిపింది. చైతన్యం పురివిప్పింది. ఉద్యమం పైకి లేసేలా పాట పచ్చజెండా ఊపి ఆశల్ని ఆరిపోకుండా చేసింది. తెలంగాణ ఉద్యమ చరిత్రకు ఎంత స్థానముందో పాటకు అంతే స్థానముంటుంది. తెలంగాణ నేలలో గొప్ప పాటలు వచ్చాయి. తెలంగాణ పాటలకు పట్టం కట్టిన కవిగాయకులు చాలా మంది ఉన్నారు. వారందరికీ ఊటకించని కవిగాయకులకు వినమ్రంగా నమస్కరిస్తూ తెలంగాణ సమాజాన్ని నడిపించే ఉద్యమ తీవ్రతను బట్టి పాట పుట్టింది. ఉద్యమ కాలాన్ని తన పల్లవుల్లో, చరణాల్లో పొందుపరుచుకొని భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశనం చేసే దిక్సూచి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక చారిత్రాత్మక ఉద్యమంలో కవి, గాయకుడు ఉద్యమానికి ముందు వరుసలో ఉంటే ఆ కవి రాసిన పాటే నేడు రాష్ట్ర గీతమై భావితరాల చరిత్రకు తార్కానంగా అందెశ్రీ పాట సజీవ సాక్ష్యంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహమే లేదు.

# రాష్ట్ర పాలనలో సీఎం రేవంత్ మార్క్

- మంత్రివర్గ విస్తరణ నుండి మొదలు సీఎం పిఆర్ఓ ల వరకు మార్పు
- బదిలీలు, నియామకాల అన్నింటా సమతూకం
- గత ప్రభుత్వానికి భిన్నంగా నియామకాలు
- దామాషా ప్రకారం పదవులను నింపే ప్రయత్నం
- సమీక్షల్లో వ్యూహరచన, బహిరంగ సభల్లో ప్రతిపక్షాలపై విమర్శలు
- ప్రజలు ఆకట్టుకునేందుకు యత్నం
- గత ప్రభుత్వానికి భిన్నంగా రేవంత్ సర్కార్ పాలన



అవధూత రవీంద్ర
తెలంగాణ బ్యూరో - 091 77994 57144

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గతంలో మరెన్నో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి తన మార్కు చూపుతూ పాలన కొనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో భాగంగా వ్యూహాత్మకంగా అధికార మార్పులు చేర్పులతో ప్రజలకు దగ్గర అయ్యేందుకు తనదైన శైలిలో పాలన కొనసాగిస్తున్నారు. పాలనలో సమీక్షలు, బహిరంగ సభల్లో విమర్శలు ఏ మాత్రం తగ్గకుండా రేవంత్ సర్కార్ మార్కు రాజకీయం కొనసాగుతోంది.

తెలంగాణలో ప్రజాపాలన అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. హామీకి అనుగుణంగానే తన మార్క్ పాలనను షురూ చేశారు రేవంత్‌రెడ్డి. ఎందుకంటే సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం ఓవైపు ప్రగతిభవన్ గడీలు బద్దలుకొట్టే పని మరోవైపు. సీన్ కట్ చేస్తే గంటల వ్యవధిలోనే ప్రగతిభవన్ గఢీలు బద్దలయ్యాయి. అప్పటినుంచే ప్రజాపాలన ప్రారంభమైందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో జనరంజక పాలన సాగుతుందని అధికార కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే టైంలో కనీసం సామాజిక న్యాయం కూడా పాటించడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. మరి ఈ రెండింట్లో ఏది నిజం.. రేవంత్ సర్కార్ కొలువుదీరినప్పటి నుంచి జరిగిన నియామకాలు.. పదవుల పంపకాలు ఏం చెబుతున్నాయో ఇప్పుడు చూద్దాం. పదవులు సహా అన్ని రిక్రూట్మెంట్లలో సామాజికవర్గాలవారీగా అందరికీ పెద్దపీట వేస్తున్నామని అధికార పక్షం చెబుతోంది. పరిపాలనలో సామాజిక న్యాయం చేయడం రేవంత్ సర్కార్‌కే సాధ్యమైంది. బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్టుగా పదవుల పంపకాలు.. అధికారుల బదిలీల విషయంలో సమతూకం జరగడం లేదా? అంటే అదంతా తప్పు అని బల్లగుద్ది చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇప్పటివరకు జరిగిన బదిలీలు, నియామకాల వివరాలను మీడియా ముందుంచారు. రేవంత్ సర్కార్ కొలువుదీరి రెండు నెలలు పూర్తికావొస్తుంది. అంటే ఆల్ మోస్ట్ 60 రోజులు అన్నమాట. కానీ ఈలోగానే ప్రతిపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్‌పై అభాండాలు వేస్తోంది. పాలనలో సామాజిక న్యాయం పాటించడం లేదని ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు సమర్థవంతంగా తిప్పికొట్టారు. ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి మల్లు రవి.. బీఆర్ఎస్‌కు కౌంటర్లు ఇచ్చారు. మహిళలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వకుండా వారిని వంటింటి కుందేళ్లుగానే చూసిన పార్టీ బీఆర్ఎస్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక కేబినెట్‌తోపాటు అధికారులకు పోస్టింగ్ ఇవ్వడంలోనూ రేవంత్ సర్కార్ సామాజిక న్యాయం పాటిస్తోంది. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఎంపిక. అవును ఉమ్మడి ఏపీయే కాదు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దళితులు ఏనాడూ స్పీకర్‌గా పనిచేసిన సందర్భాలు లేవు. కానీ రేవంత్ ప్రభుత్వంలో మాత్రం వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్పీకర్‌గా అవకాశమిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి. డిప్యూటీ సీఎం పదవి దళితుడైన భట్టి విక్రమార్కకు దక్కింది. ఇక మంత్రిమండలి కూర్పులోనూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించింది. ఆందోల్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహా దళితుడు. ఆయనకు వైద్యారోగ్యశాఖ మంత్రిగా అవకాశం ఇచ్చింది కాంగ్రెస్. కోయ జాతికి చెందిన ములుగు ఎమ్మెల్యే సీతక్క, పద్మశాలి సామాజికవర్గానికి చెందిన కొండా సురేఖ, గౌడ సామాజికవర్గం నుంచి పొన్నం ప్రభాకర్, బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంత్రివర్గంలో ఉన్నారు. తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుకు వెలమ సామాజికవర్గం కోటాలో మంత్రి పదవులు దక్కాయి. ఆ తర్వాత కీలకమైన ప్రభుత్వ విప్‌లలోనూ సామాజిక న్యాయం పాటించిన చరిత్ర కాంగ్రెస్ సర్కార్‌దే. ప్రస్తుతానికి శాసనసభలో నలుగురు ప్రభుత్వ విప్‌లు ఉన్నారు. అందులో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీసీ-కురుమ, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎస్సీ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బీసీ-మున్నూరుకాపు, డోర్నకల్ ఎమ్మెల్యే లంబాడా వర్గానికి చెందిన రాంచంద్రనాయక్ కూడా ఉన్నారు.

ఇక సీఎంవో అధికారుల నియామకంపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి. సీఎం పేషీలో అన్ని సామాజికవర్గాల అధికారులు ఉన్నారు. సీఎం కార్యదర్శులుగా ఉన్న శేషాద్రి బ్రాహ్మణ్, సంగీత దళిత్, మాణిక్‌రాజ్ బీసీ, షాన్‌వాజ్‌ఖాసీం మైనార్టీ, శ్రీనివాస్ ఓసీ సామాజికవర్గానికి చెందినవారు. ఇక ప్రభుత్వంలోనూ కీలకమైన పోస్టుల్లో వివిధ వర్గాలకు చెందిన అధికారులు ఉన్నారు. పురపాలక శాఖ కార్యదర్శిగా షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు చెందిన దాన కిషోర్ ఉన్నారు. విద్యాశాఖ కార్యదర్శిగా బీసీ అయిన వెంకటేశం, గనులశాఖ ముఖ్యకార్యదర్శిగా ఎస్టీ సామాజికవర్గానికి చెందిన మహేశ్ దత్ ఎక్కా, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా మైనార్టీ వర్గానికి చెందిన రిజ్వీని రేవంత్ సర్కార్ అపాయింట్ చేసింది.

పోస్టింగ్‌లు, ట్రాన్స్‌ఫర్‌లలోనూ రేవంత్ సర్కార్ న్యాయం పాటించింది. రాచకొండ కమిషనరేట్‌కు దళితుడైన సుధీర్‌బాబును సీపీగా నియమించింది. సైబరాబాద్‌కు బ్రాహ్మణ్ అయిన అవినాష్ మహంతి, హైదరాబాద్‌కు రెడ్డి సామాజికవర్గానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డిని నియమించింది.

(మిగతా రేపటి సంచికలో)

# బిజినెస్



## మళ్లీ 72 వేల పైకి సెన్సెక్స్

భారత ఈక్విటీ మార్కెట్లు అధిక లాభాలను సాధించాయి. అంతకుముందు సెషన్‌లో తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు మంగళవారం ఉదయం నుంచే లాభాల బాట పట్టాయి. రోజంతా అదే ధోరణిలో సాగిన ర్యాలీ ప్రధా నంగా విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ప్రవాహానికి తోడు ఐటీ దిగ్గజాలు టీసీఎస్, ఇన్ఫో సిస్ షేర్లలో కొనుగోళ్లతో లాభల పంట పండించాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 454.67 పాయింట్లు లాభపడి 72,186 వద్ద, నిఫ్టీ 157. 70 పాయింట్లు పెరిగి 21,929 వద్ద ముగిశాయి. నిఫ్టీలో ఐటీ, మెటల్, ఆటో, ఫార్మా, హెల్త్‌కేర్ రంగాలు రాణించాయి. సెన్సెక్స్ ఇండెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, మారుతీ సుజుకి, టీసీఎస్, విప్రో, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు అధిక లాభాలను సాధించాయి. పవ ర్‌గ్రిడ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐటీసీ, కోటక్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్సర్వ్ స్టాక్స్ నష్టాలను నమోదు చేశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 83.05 వద్ద ఉంది.



## ఎం క్యూరా మొబైల్ హెల్త్
## మెడిలాంజ్ ఆరంభం

హైదరాబాద్ : ఎం క్యూరా మొబైల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవల ప్రీమియం ఇంటిగ్రేటెడ్ డైరెక్ట్, టెలికన్సల్టేషన్ ప్లాట్‌ఫారమ్, మెడిలాంజ్ ని పరిచయం చేసింది. స్థానిక పాలిక్లినిక్స్, మధ్య-పరిమాణ ఆసుపత్రులకు ఒక వరంలా నిలిచే , మెడిలాంజ్ యొక్క హబ్-అండ్-స్పోక్ మోడల్, నగరాల్లో, విదేశాలలో కూడా నిపుణుల సేవలను రోగులు పొందడం లో సహాయపడుతుంది. ఎం క్యూరా వ్యవస్థాపకులు సీఈఓ మధుబాల రాధాకృష్ణన్ మాట్లాడుతూ, మెడిలాంజ్ అనేది నెక్స్ట్-జెన్ టెలికన్సల్టేషన్ ప్లాట్‌ఫారమ్, ఇది సమగ్ర వ్యాధి నిర్వహణ కోసం పూర్తి కేసు ఫైల్‌ను సృష్టించటం, నిపుణుల కన్సల్టేషన్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ ప్రీ-అసెస్మెంట్ మాడ్యూల్‌ను అందిస్తుంది. ఇది డాక్టర్ టు డాక్టర్ కమ్యూనికేషన్ని సాధ్యం చేయడం ద్వారా భారతదేశంలోని రోగులకు ఆరోగ్య సంరక్షణలో అంతరాన్ని తగ్గిస్తుంది... అని అన్నారు.

## బజాజ్ ఫిన్సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్ -
## మిడ్ క్యాప్ ఫండ్ మోట్ ఇన్వెస్టింగ్

ముంబై/పూణె : బజాజ్ ఫిన్సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్, కొత్త ఈక్విటీ ఫండ్ 'బజాజ్ ఫిన్సర్వ్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది 'మోట్ ఇన్వెస్టింగ్' ద్వారా పెట్టుబడిదారుల సంపదను పెంచడానికి వ్యూహాత్మకంగా రూపొందించబడింది. ఫండ్ అనేది ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్, ఇది లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ స్టాక్లలో పెట్టుబడిని లక్ష్యంగా చేసుకుంటుంది, దీర్ఘకాలిక స్థిరత్వం, లాభదాయకతను నిర్ధారించడానికి ఎకనామిక్ మోట్స్ భావనను నొక్కి చెబుతుంది. ఉత్పత్తి ఆవిష్కరణ గురించి వ్యాఖ్యానిస్తూ, గణేష్ మోహన్, సిఈఓ, బజాజ్ ఫిన్సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇలా వ్యాఖ్యానించారు, ఈ కొత్త ఉత్పత్తి విడుదల మా వ్యూహాత్మక దృష్టిని, మార్కెట్ డైనమిక్స్ యొక్క లోతైన గ్రహణశక్తిని నొక్కి చెబుతుంది. మేము రెండు పెద్ద-స్థాయి వృద్ధి అవకాశాలుగా కార్పొరేషన్లు, అతి చురుకైన మిడ్‌క్యాప్ ఎంటర్‌ప్రైజెస్ లను ఉపయోగించుకుంటున్నాము.

ఈ వ్యూహం సుస్థిర దిగ్గజాలు అందించే స్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాల నుండి ప్రయోజనం పొందేలా చేస్తుందన్నారు. నిమేష్ చందన్, సిఐఓ, బజాజ్ ఫిన్సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇలా అన్నారు, లార్జ్, మిడ్ క్యాప్ అనేది అనేక కంపెనీలు తమ వ్యాపారాలలో నాయకత్వం వహించే కేటగిరీ. ఈ ఫండ్ యొక్క ముఖ్య లక్షణం మోట్ ఇన్వెస్టింగ్ వ్యూహం ఆధారంగా స్టాక్ ఎంపిక. అని వివరించారు.

## హిల్టన్ మెటల్ ఫోర్జింగ్ లిమిటెడ్
## రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్




ముంబై : స్టీల్ ఫోర్జింగ్ పరిశ్రమలో ప్రముఖ తయారీదారు, పంపిణీదారు అయిన హిల్టన్ మెటల్ ఫోర్జింగ్ లిమిటెడ్, రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్, ఫ్లాంజులు, ఫిటింగ్స్, ఆయిల్ ఫీల్డ్, మెరైన్ ఉత్పత్తులలో ప్రత్యేకత కలిగి ఉంది. రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్కు సంబంధించిన పెద్ద వ్యాపారాన్ని ఈ సంస్థ ఆశిస్తోంది. ఈ కంపెనీ సంవత్సరానికి 48,000 చక్రాలను తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. రీప్లేస్ మెంట్ మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్ ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. టెండర్ మార్గం ద్వారా సమీప భవిష్యత్తులో పెద్ద రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్ ఆర్డర్లను కంపెనీ ఆశిస్తోంది. కంపెనీ 2022 ప్రారంభంలో సాంకేతికంగా ప్రత్యేకమైన ఉత్పత్తి అయిన రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్ వ్యాపారాన్ని అభివృాఎద్ధి చేయడం ప్రారంభించింది. గత 18 నెలల్లో కంపెనీ 2000 కంటే ఎక్కువ రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్స్, రైల్ గేర్ బ్లాంక్ లను సరఫరా చేసింది. కంపెనీ భారతదేశంలోని వివిధ భారతీయ రైల్వే వర్క్ షాప్ లలో రీప్లేస్ మెంట్ మార్కెట్ కోసం రైల్వే ఫోర్జ్ వ్యాగన్ వీల్ ను సరఫరా చేస్తుంది.

## సీగర్ టెక్నాలజీస్‌తో హలా మెబిలిటీ భాగస్వామ్యం



హైదరాబాద్ : ఈ-మాస్ ఈవీ ప్లాట్ ఫారమ్ లో అప్రతిహతంగా దూసుకుపోతున్న హలా మొబిలిటీ... ప్రముఖ లిథియం-అయాన్ బ్యాటరీల తయారీ సంస్థ సీగర్ టెక్నాలజీస్తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా 2026 నాటికి హైదరాబాద్ లో 18,000 టు ఈవీ 2 వీలర్స్ ను మార్కెట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిద్వారా మొదటి విడతగా హలా మొబిలిటీ 2000 ఈ2వాట్లను అందించేందుకు సిద్ధమైంది. చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, విజయవాడ, ముంబై మరియు పూణే లాంచి వంటి ఇతర ప్రధాన భారతీయ నగరాలకు విస్తరించబోతున్నారు. ఈ సందర్భంగా హలా మొబిలిటీ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. హలాలో , మేము ఎలక్ట్రిక్ వెహికల్ సేవలను మరింత మెరుగుపరచడానికి నిరంతరం కృాఎషి చేస్తూనే ఉంటాం. మా వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించేందుకు సౌలభ్యం, సౌకర్యం మరియు ప్రాధాన్యతనిచ్చే సాంకేతికతతో కూడిన అత్యాధునిక పరిష్కారాల కోసం ప్రతీక్షణం అన్వేషిస్తూనే ఉంటాం. కేవలం 40 నిమిషాల్లో తమ ఈవీలను 80% వరకు ఛార్జ్ చేసే టెక్నాలజీ ఇప్పుడు రైడర్ లకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుంది. తద్వారా ఎలాంటి టెన్షన్ లేకుండా వినియోగదారులు తమ వాహనాలను రైడ్ చేసుకోవచ్చు మరియు మెరుగైన మైలేజ్ ద్వారా ఆర్థికంగా ఉపయోగంగా ఉంటుంది. అంతేకాకుండా పొడిగించిన బ్యాటరీ లైఫ్తో సమర్థవంతమైన 2వాట్ పరిష్కారం కూడా లభిస్తుంది. ఈ సహకారాలు మా ప్లాట్ఫారమ్ యొక్క యాక్సెసిబిలిటీ మరియు రీచ్ను పెంచడమే కాకుండా వినియోగదారులకు స్థిరమైన మొబిలిటీ ఎంపికలను మరింత ఆకర్షణీయంగా మరియు ఆచరణాత్మకంగా చేయడానికి కూడా దోహదం చేస్తాయి. అని శ్రీకాంత్ తెలిపారు.

## ఐఓటి స్మార్ట్ సెంట్రల్‌ను ప్రారంభించిన వి బిజినెస్




ప్రముఖ టెలికాం ప్లేయర్, భారతదేశంలోని అతిపెద్ద ఐఓటి ప్లేయర్లలో ఒకటైన వి యొక్క ఎంటర్‌ప్రైజ్ విభాగం, వి బిజినెస్ తమ వి బిజినెస్ ఐఓటి స్మార్ట్ సెంట్రల్‌ను ప్రారంభించింది. భవిష్యత్-సిద్ధమైన, పూర్తిగా ఇంటిగ్రేటెడ్, స్వీయ-సంరక్షణ ఐఓటి కనెక్టివిటీ, పరికర నిర్వహణ వేదిక. కొత్తగా ప్రారంభించబడిన వి బిజినెస్ ఐఓటి స్మార్ట్ సెంట్రల్ ప్లాట్‌ఫారమ్ రియల్ టైమ్ ప్రాతిపదికన రిమోట్‌గా ఐఓటి ఆస్తులను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి సంస్థలకు అధికారం ఇస్తుంది. ఈ కార్యక్రమం గురించి వొడాఫోన్ ఐడియా ఈవిపి - హెడ్ ఐఓటి బిజినెస్ అమిత్ సత్పతి మాట్లాడుతూ, ఐఓటి యొక్క పెరుగుతున్న స్వీకరణతో, రాబోయే దశాబ్దంలో ఒక భారీ ఐఓటి పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది, ఇది బిలియన్ల కొద్దీ కనెక్ట్ చేయబడిన పరికరాలను ఎనేబుల్ చేస్తుంది. వి బిజినెస్ ఐఓటి స్మార్ట్ సెంట్రల్ ప్రారంభించడం అనేది భారతదేశ ఐఓటి విభాగంలో మా బలమైన సామర్థ్యాలు, నాయకత్వానికి అనుబంధంగా ఒక సహజమైన పురోగతి. భారతదేశంలో ఐఓటి వృద్ధి కథనానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రయత్నాలను మేము అభినందిస్తున్నాము అని అన్నారు. వి బిజినెస్ ఐఓటి స్మార్ట్ సెంట్రల్ కస్టమర్లకు అందించిన వ్యాపార ప్రయోజనాల గురించి రివోల్ట్ మోటర్స్ డైరెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ భారత మార్కెట్‌లో ఎలక్ట్రిక్ మోటర్‌సైకిల్ లీడర్‌గా, మేము ఐఓటి టెక్నాలజీని, డెలివరీని క్లాస్ అనుభవంలో అత్యుత్తమంగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మా పోటీ ప్రయోజనాన్ని కొనసాగించడానికి, మా ఐఓటి సొల్యూషన్ భాగస్వామి వి బిజినెస్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. వి బిజినెస్ ఐఓటి స్మార్ట్ సెంట్రల్ ప్లాట్‌ఫారమ్ మాకు కార్యాచరణ వ్యయాన్ని తగ్గించడానికి, రియల్ టైమ్ విజిబిలిటీని మెరుగుపరచడానికి, బహుళ కార్యాచరణ వర్క్ స్ట్రీమ్‌లను ఆటోమేట్ చేయడానికి మాకు వీలు కల్పించింది అని అన్నారు.

## హైదరాబాద్‌లో జొమాటో డెలివరీ పార్టనర్స్ డే



హైదరాబాద్ భారతదేశ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫారమ్ జొమాటో ఇటీవల హైదరాబాద్‌లో తన డెలివరీ పార్ట్నర్స్ డే వేడుక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ డెలివరీ పార్ట్నర్స్ డేస్ కార్యక్రమంలో తన డెలివరీ భాగస్వాములు కంపెనీకి అందించిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించి సత్కరించి, వారి కుటుంబాలకు ఆనందాన్ని అందించింది. జొమాటో, ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ విభాగం సీఈఓ రాకేశ్ రంజన్ మాట్లాడుతూ, మా డెలివరీ భాగస్వాములు మా సంస్థకు నిజమైన వెన్నెముక. సమాజానికి ఉత్తమ సేవలు అందించేందుకు కర్తవ్యాన్ని మించిన మా డెలివరీ భాగస్వాముల అనేక హృదయపూర్వక కథనాలను మేము తరచుగా ఆలకిస్తూ ఉంటాము. ముఖ్యంగా సవాళ్లతో కూడిన పరిస్థితులలో ఈ అవార్డులు వారి పరోపకార స్ఫూర్తిని మరియు వారి అసాధారణమైన సేవను గౌరవించే మార్గం అని వివరించారు. పురస్కారాల ప్రదానోత్సవంలో భాగంగా జొమాటో జనవరి 27 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో డెలివరీ భాగస్వాముల కోసం ఫస్ట్-రెస్పాండర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది.

ఇటీవల ప్రారంభించిన ఈ కార్యక్రమం డెలివరీ భాగస్వాములు ప్రొఫెషనల్, సర్టిఫైడ్ ట్రైనింగ్ మాడ్యూల్స్ ద్వారా మెడికల్ ఫస్ట్-ఎయిడ్, సీపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) సూక్ష్మ నైపుణ్యాలను తెలుసుకునేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. జొమాటో తన డెలివరీ భాగస్వాములందరికీ సురక్షితమైన మరియు సమ్మిళిత వాతావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉంది.

కంపెనీ తన డెలివరీ నెట్వర్క్లో దయతో కూడిన సంస్కృతిని పెంపొందించుకుంటూ భాగస్వామి సామర్థ్యాలను మెరుగుపరచేందుకు శిక్షణ, మద్దతుకు వనరులను కేటాయించడాన్ని కొనసాగిస్తుంది.

## జీ5 గ్లోబల్ యొక్క 'రిఫర్, సంపాదించు' కేంపెయిన్

జీ5 గ్లోబల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌గా మీ వినోదమైన ఆటను మెరుగుపరుచుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఇది భారతదేశం, యుఎస్‌లోని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన 'రిఫర్ అండ్ ఎర్న్' అనే ఒక ప్రతికేమైన కార్యక్రమాన్ని ప్రారంభించింది. మీరు చేయాల్సిందల్లా జీ5 గ్లోబల్ కోసం సైన్ అప్ చేయడానికి యునైటెడ్ స్టేట్స్‌లోని మీ స్నేహితులు, కుటుంబ సభ్యులను సూచించడం. వారు జీ5 గ్లోబల్‌కు విజయవంతంగా సభ్యత్వం పొందినప్పుడు, మీరిద్దరూ సామ్ బహదూర్, తేజస్, ఘూమర్, గదర్ 2, కూస్ మునిసామి వీరప్పన్ మరియు జీ5 ఒరిజినల్ లాంటివి అయిన కడక్ సింగ్, మిస్సెస్ అండర్ కవర్ తప్పకుండా చూడాలి అనుకునే బ్లాక్‌బస్టర్లను కలిగి ఉన్న ప్రీమియం కంటెంట్ యొక్క విస్తారమైన లైబ్రరీలోకి ప్రవేశించడమే కాకుండా దురంగ 2, తర్లా, అబార్ ప్రోలాయ్, మొదలైనవి కానీ మీరు కొన్ని అద్భుతమైన బహుమతులు కూడా పొందుతారు! రిఫర్ చెయ్యండి సంపాదించండి అనేది ఒక సరాలమైన రిఫరెల్ ప్రారంభం కన్నా పెద్దది; జీ5 గ్లోబల్‌లోని మా అసమానమైన కంటెంట్ లైబ్రరీ ద్వారా దక్షిణ ఆసియా వినోదం యొక్క గొప్పతనాన్ని అన్వేషించడానికి, కనెక్ట్ చేయడానికి, పంచుకోవడానికి ఇది ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ కార్యక్రమాన్ని వేరుగా ఉంచేది రెఫరర్, చేరడం ద్వారా రెఫరల్ లాభం రెండింటిలో ఉండే దాని ద్వంద్వ ప్రయోజనం.ఈ విభిన్న ప్రారంభం భారత దేశంలో ఉన్న సబ్స్క్రైబర్స్ కి వారికి ఇష్టమైన కార్యక్రమాలను యు ఎస్ లో ఉన్న వారి కుటుంబం, స్నేహితులతో పంచుకోవడానికి, బహుమతులను పొందడానికి ఉపయోగపడుతుంది.

## ఇంగ్లీష్ ప్రావీణ్యత పరీక్ష కోసం
## పియర్సన్ నూతన పిటిఈ కోర్ బుకింగ్

హైదరాబాద్, ప్రపంచంలోని ప్రముఖ లెర్నింగ్ కంపెనీ, పియర్సన్ దాని సరికొత్త ఆంగ్ల భాషా ప్రావీణ్యత పరీక్ష, పిటిఈ కోర్, కోసం ఇప్పుడు బుకింగ్‌లు తెరిచామని ఈరోజు ప్రక టించింది. పిటిఈ కోర్ గత సంవత్సరం ఇమ్మి గ్రేషన్, రెఫ్యూజీస్, సిటిజెన్‌షిప్ కెనడా నుండి ఆమోదం పొందింది, ఇప్పుడు కెనడా లేదా కెన డియన్ పౌరసత్వానికి శాశ్వత ఆర్థిక వలస ప్రయోజనాల కోసం ఆంగ్ల భాషా ప్రావీణ్యం యొక్క రుజువును అందించడానికి తీసుకోవ చ్చు. మొదటి పిటిఈ కోర్ పరీక్షలు ఫిబ్రవరి 12 నుండి తీసుకోవచ్చు. పియర్సన్ ఇండియా ఇంగ్లిష్ లాంగ్వేజ్ లెర్నింగ్ డైరెక్టర్ ప్రభుల్ రవీందర్ మాట్లాడుతూ, భారత్లోని టెస్ట్ టేకర్లకు పిటిఈ కోర్ని అందుబాటులోకి తీసుకురా వడానికి మేము సంతోషిస్తున్నాము మరియు పరీక్ష రాసేవారు కెనడాలో జీవించడం, పని చేయాలనే వారి కలలను సాధించడంలో సహా యపడటానికి మేము సంతోషిస్తున్నాము.

## అమెజాన్ ఇక
## ఫుల్ ఫిల్‌మెంట్ నెట్‌వర్క్

భారతదేశంలోని దాదాపు సగం మంది కస్టమర్ ఆర్డర్లు ఇప్పుడు తమ అసలు ప్యాకేజింగ్‌లో దాని ఫుల్ ఫిల్‌మెంట్ నెట్‌వర్క్ నుండి కేవలం అమెజాన్‌చే జోడించబడిన చిరునామా లేబుల్‌తో- లేదా తగ్గిన ప్యాకేజింగ్‌తో, షిప్పింగ్ చేయబడతాయని అమెజాన్ ఈ రోజు ప్రకటించింది. ప్యాకేజింగ్‌ను తగ్గించాలనే కంపెనీ నిబద్ధతలో భాగంగా, పునర్వినియోగ క్రేట్ లేదా ముడతల పెట్టెలో బహుళ సరుకులను పంపిణీ చేయడం ద్వారా వ్యక్తిగత సరుకుల కోసం అమెజాన్ దాని స్వంత ప్యాకేజింగ్ను జోడించడాన్ని నివారిస్తుంది. అమెజాన్ ఇప్పుడు ఈ డెలివరీలను 2019లో ప్రారంభించిన తొమ్మిది నగరాల నుంచి భారతదేశంలోని 300 కంటే ఎక్కువ నగరాలకు ఇది పెరిగింది. జూన్ 2020లో తమ భారతీయ ఫుల్ ఫిల్‌మెంట్ నెట్‌వర్క్‌లో సన్నని-ఫిల్మ్ సింగిల్-యూజ్1 ప్లాస్టిక్ ప్యాకేజింగ్ మెటీరియల్‌ని కాగితం, కార్డ్‌బోర్డ్ ఆధారిత ప్యాకేజింగ్‌తో భర్తీ చేసినప్పటి నుండి 5,300 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్‌లను ఉపయోగించకుండా ఉందని అమెజాన్ అంచనా వేసింది. అమెజాన్ వద్ద, మా కార్యకలాపాలలో మరింత స్థిరంగా ఉండటానికి మేము పని చేస్తున్న వేళ, ప్యాకేజింగ్‌ను తగ్గించాలనే మా నిబద్ధత దిశగా మేము తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము అని అమెజాన్ ఇండియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ అన్నారు. మేము సాధించిన పురోగతికి నేను గర్వపడుతున్నాను, అమెజాన్ యొక్క ఇండియా ఫుల్ ఫిల్‌మెంట్ సెంటర్ల నుండి దాదాపు సగం ఆర్డర్లు ఇప్పుడు కస్టమర్లకు తగ్గించబడిన లేదా అదనపు ప్యాకేజింగ్ లేకుండా షిప్పింగ్ చేయబడుతున్నాయి. మేము ఈ వేగాన్ని పెంచడం కొనసాగిస్తాము. భారతదేశంలోని కస్టమర్లు పొందే ప్యాకేజింగ్ మొత్తాన్ని మరింత తగ్గించడానికి పని చేస్తామని అన్నారు.

## వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ 'భారత్' కోసం
## మైక్రో-హౌసింగ్ లోన్ ఆవిష్కరణ

హైదరాబాద్ : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లోని మైక్రో-హౌసింగ్ విభాగంలో తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని తక్కువ-ఆదాయ గృహాలు గృహయజమాని కోసం అవసరమైన క్రెడిట్‌ను యాక్సెస్ చేయ డానికి ఈ ఉత్పత్తి రూపొందించబడింది. ఈ ఉత్పత్తి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ (వాస్తు హెచ్‌ఎ ఫ్‌సి)ని 15 రాష్ట్రాల్లో స్థిరపడిన జాతీయ ఫ్రాంచైజీ ద్వారా టైర్ 2, 3, 4మార్కెట్ విభాగాల్లోకి మరింత లోతుగా వెళ్లేలా చేస్తుంది. క్యాటరింగ్, కిరాణా దుకాణాలు, ఫార్మసీలు, టైలర్లు, బేకరీలు మొదలైన అసంఘటిత రంగాలలో చిన్న వ్యాపారాలలో నిమగ్నమై ఉన్న వారి కోసం వాస్తు హెచ్‌ఎఫ్‌సి మైక్రో-హౌసింగ్ లోన్‌ల పరిష్కారాన్ని రూపొందించింది, వారు సాధారణంగా క్రెడిట్‌కు కొత్తవారు, నెలవారీ కుటుంబ ఆదాయం రూ. 15,000 నుండి రూ 25,000. ఉండాలి. వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప్ మీనన్ మాట్లాడుతూ హౌసింగ్ రంగం దాని లీనమయ్యే సామాజిక ప్రభావం కారణంగా దేశం యొక్క అభివృద్ధికి ఉత్ప్రేరకం. ఒక వర్గంగా మైక్రో-హౌసింగ్‌పై దృష్టి కేంద్రీకరించడం వెనుకబడిన వారి కోసం క్రెడిట్ యాక్సెస్ ఛానెల్లను రూపొందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఆర్థిక చేరికను మరింత పెంచే దిశగా ఒక అడుగు అని అన్నారు. మేము ఇచ్చే దాదాపు ప్రతి గృహ రుణం, ఒక మహిళ రుణగ్రహీత లేదా సహ-రుణగ్రహీత, అన్నారాయన.

## టాటా ఏఐఏ లైఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
## ఎండిగా వెంకటాచలం హెచ్



ముంబై : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఐఆర్డిఏఐ నుండి రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మేనే జింగ్ డైరెక్టర్‌గా వెంకటాచలం హె చ్‌ని నియమించినట్లు ప్రక టించింది. వెంకటాచలం హెచ్.

ప్రస్తుత చీఫ్ ఎగ్జి క్యూ టివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్, నవీన్ తహి ల్యాని టాటా గ్రూప్‌లో మరొక పాత్రకు మారారు. టాటా ఏఐఏ లైఫ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు.

వెంకీకి లైఫ్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్, కస్టోడియల్ సర్వీసెస్‌లో 27 సంవత్సరాల అనుభవం ఉంది. అతను సేల్స్ డిస్ట్రిబ్యూషన్, స్ట్రాటజీ, బిజినెస్ అండ్ ప్రాసెస్ డెవలప్‌మెంట్, కీ అకౌంట్ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యం కలిగి ఉన్నాడు. అతను 2016లో టాటా ఏఐఏలో చేరాడు. అతని మునుపటి పాత్రలో ప్రెసిడెం ట్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్గా ఉన్నారు. మార్కెటింగ్, స్ట్రాటజీ, అనలిటిక్స్, డైరెక్ట్ డిజిటల్ బిజినెస్ వంటి రంగాలలో వెంకీ అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.




AZAD

AZAD ENGINEERING LIMITED

EXTRACT OF DETAILED CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE 3RD QUARTER ENDED 31ST DECEMBER 2023

(Rs. In Mn)

| SR. NO. | PARTICULARS | QUARTER ENDED 31.12.2023 | QUARTER ENDED 30.09.2023 | QUARTER ENDED 31.12.2022 | NINE MONTHS ENDED 31.12.2023 | NINE MONTHS ENDED 31.12.2022 | YEAR ENDED 31.03.2023 |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Total income from operations (net) | 1,076.68 | 934.78 | 623.24 | 2,772.03 | 1,716.12 | 2,615.21 |
| 2 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 265.85 | 200.89 | 29.51 | 581.40 | (70.11) | 131.59 |
| 3 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 265.85 | 200.89 | 29.51 | 581.40 | (70.11) | 131.59 |
| 4 | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items ) | 168.05 | 194.27 | 38.50 | 436.35 | (63.68) | 84.73 |
| 5 | Total Comprehensive Income for the Period | 170.93 | 190.52 | 39.01 | 435.85 | (60.88) | 86.79 |
| 6 | Reserves (Excluding Revaluation Reserves as per Balance Sheet of Previous Accounting Year) | | | | | | 2,023.36 |
| 7 | Equity Share Capital (Paid-up Amount) | 118.23 | 99.11 | 99.11 | 118.23 | 99.11 | 99.11 |
| 8 | Earnings Per Share (of Rs. 2/- each) (for continuing & discontinued operations) | | | | | | |
| | 1. Basic | 3.37 | 3.93 | 0.83 | 8.74 | (1.38) | 1.79 |
| | 2. Diluted | 3.37 | 3.93 | 0.83 | 8.74 | (1.38) | 1.79 |

NOTES:
- The above financial results have been prepared in accordance with the principles laid down in Ind AS 34-Interim Financial Reporting prescribed under section 133 of Companies Act, 2013 read with rules issued thereunder and the accounting principles generally accepted in India.
- The above Financial Results is an extract of the detailed format of results for the 3rd quarter ended on 31st December, 2023 filed with the Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Financial Results for the 3rd quarter ended on 31st December, 2023 are available on the website of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com) and also on Company's Website www.azad.in
- The above results were reviewed by the Audit Committee of the Company and thereafter approved by the Board of Directors in their meetings held on 06th February, 2024.
- Previous periods figures have been regrouped/ rearranged, wherever necessary to confirm to current periods classifications.
- The figures for the quarter ended 31st December, 2022 and 31st December, 2023 represents the balance between unaudited financial results in respect of the nine months ended and those published till the half year ended of the respective financial year.
- The Standalone Financial Results of the Company for the 3rd Quarter ended on 31st December, 2023 are available on the Company's Website www.azad.in and on the website of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com). Key Numbers of Standalone Financial Results are as given below:

(Rs. In Mn)

| Particulars | Quarter Ended | | | Nine Months Ended | | Year Ended |
|---|---|---|---|---|---|---|
| | 31.12.2023 Un-audited | 30.09.2023 Un-audited | 31.12.2022 Un-audited | 31.12.2023 Un-audited | 31.12.2022 Un-audited | 31.03.2023 Audited |
| a) Turnover / Revenue | 892.26 | 828.37 | 598.00 | 2,479.73 | 1,667.61 | 2,516.75 |
| b) Profit Before Tax | 265.84 | 201.14 | 29.51 | 581.59 | (69.73) | 131.94 |
| c) Profit After Tax | 168.04 | 194.49 | 38.32 | 436.51 | (63.55) | 85.08 |
| d) Total Comprehensive Income | 170.92 | 190.74 | 38.83 | 436.01 | (60.75) | 87.14 |

For & on behalf of the Board of Directors
**Azad Engineering Limited**

**Place:** Hyderabad
**Date:** 06th February, 2024

**Ful Kumar Gautam**
Company Secretary & Compliance Officer

**Registered and Corporate Office:** 90/C, 90/D, Phase-1, I.D.A. Jeedimetla, Hyderabad - 500 055, Telangana, India.
**E-mail:** cs@azad.in; **Website:** www.azad.in; **Telephone:** +91 40 2309 7007; **Corporate Identity Number:** U74210TG1983PLC004132

Adfactors 566



## సీఎంతో ఫిషిన్ ఇండియా కంపెనీ ప్రతినిధుల భేటి

**పాల్గొన్న జాయ్ ఫోక్, మనీష్ కుమార్, అల్తాఫ్ అలీ ఖాన్, వందన కుమార్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఫిషిన్ ఇండియా కంపెనీ ప్రతినిధులు జాయ్ ఫోక్, మనీష్ కుమార్, అల్తాఫ్ అలీ ఖాన్, వందన కుమార్ మంగళవారం కలుసుకున్నారు. వివిధ అంశాలపై చర్చించారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో రక్షణ కరువు

**బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్. శిల్పా రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళలకు, యువతులకు, పిల్లలకు రక్షణ లేదని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి విమర్శించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో గత మూడురోజుల క్రితం స్థానిక ఎస్సీ హాస్టల్ లో విద్యార్థినుల ఆత్మహత్య చేసుకొని చనిపోయిన విషయం అందరికి తెలిసిందే ఈ రోజు ఆ హాస్టల్ని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులు పరిశీలించి కనీస వసతులు లేవు, బాలికల వసతి గృహంలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత ఉంటి తే ఎంత అని ధ్వజం ఎత్తారు. సొంత భవనాలు లేకుండా ప్రయివేటు భవనాలలో హాస్టల్స్ ని ఏర్పాటు చేసి కనీస వసతులు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ప్రభుత్వం అధికారులు ఉండికూడా భరోసా కల్పించలేని స్థితిలో సంక్షేమ హాస్టల్స్ అధికారులు, సరైన మౌళిక సదుపాయాలు, భద్రత కల్పించాలి అని శిల్పా రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.



# కాలిఫోర్నియాలో కుంభవృష్టి..

- భారీ వర్షం, హిమపాతం దెబ్బకు అతలాకుతలం
- చాలా చోట్ల మెరుపు వరదలు
- రాష్ట్రంలో తీవ్ర అవస్థలు పడుతోన్న ప్రజానీకం
- పసిఫిక్ తీర హైవేను మూసివేయాలని అధికారుల నిర్ణయం
- ఎనిమిది కౌంటీల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన గవర్నర్

కాలిఫోర్నియా: అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో తుపాను కారణంగా కుంభవృష్టి కురిసింది. అదే సమయంలో కొన్ని ప్రదేశాలను హిమపాతం ముంచెత్తింది. బలమైన గాలులకు తోడు రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. మొత్తం 130చోట్ల నుంచి వరదల సమాచారం అందిందని అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలోని ఎనిమిది కౌంటీల్లో అత్యవసర పరిస్థితిని విధిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. తుపాను కారణంగా దెబ్బతినడంతో పసిఫిక్ తీర హైవేను మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలోని దక్షిణాన ఉన్న పర్వతప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని లాస్ ఏంజిలెస్ మేయర్ విజ్ఞప్తి చేశారు. చాలా చోట్ల వీధుల్లోకి బురద కొట్టుకొచ్చింది. 100 చోట్ల మట్టి పెళ్లలు విరిగిపడ్డట్లు సమాచారం. బెల్ ఎయిర్, బెవర్లీ హిల్స్ వద్ద భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. లాస్ ఏంజిలెస్ ప్రాంతంలో గత 150 ఏళ్లలో నమోదైన తొలి ఐదు అత్యధిక వర్షపాతాల్లో ఇది ఒకటి. రెండు రోజుల్లో 6.35 అంగుళాల వర్షం కురిసింది. 1934లో పడిన 7.98 అంగుళాల వర్షపాతమే ఇక్కడ రికార్డు. శాన్ఫ్రాన్సిస్కోలో చాలా చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. కొన్ని చోట్ల చెట్లు కూలిన ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం కూడా వాతావరణం ఇలానే కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు ఇదే తుపాను లాస్వెగాస్, నెవాడ ప్రాంతాల్లో భారీ హిమపాతానికి కారణమైంది. లీ కెనైన్ స్కీ రిసార్ట్ వద్ద మంచు పెళ్లలు విరిగిపడ్డాయి. మమ్మూత్ స్కీబేస్లో 33 అంగుళాల హిమపాతం నమోదైంది. వేల సంఖ్యలో విమాన సర్వీసుల్లో జాప్యం లేదా రద్దు చోటు చేసుకొంది. లాస్ ఏంజిలెస్ ఎయిర్ పోర్టులో 1,100 విమాన సర్వీసుల్లో జాప్యం చోటు చేసుకోగా.. మరో 60 రద్దయ్యాయి. శాన్ఫ్రాన్సిస్కోలో 255 విమానాలు రద్దు కాగా.. మరో 840 సర్వీసుల్లో జాప్యం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,90,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కాలిఫోర్నియా, అరిజోనా, నెవాడాల్లో 3.5 కోట్ల మంది ప్రస్తుతం వరద ముప్పులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# మార్చి నుంచి వందేభారత్ స్లీపర్

## ఇప్పటి సర్వీస్‌ల కంటే మరింత వేగం



డిల్లీ: వందేభారత్ ఎక్స్ప్రెస్ స్లీపర్ రైళ్ల ట్రయల్ రన్ మార్చి నెల నుంచి చేపట్టనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఏప్రిల్లో ఈ సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని, తొలి రైలును దిల్లీ-ముంబయిల మధ్య ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రాజధాని ఎక్స్ప్రెస్ కంటే వేగంగా ప్రయాణించే ఈ రైలులో 16 నుంచి 20 (ఏసీ, నాన్-ఏసీ) కోచ్లు ఉంటాయి. వీటితో దేశంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని రైల్వే అధికారులు తెలిపారు. రాత్రి వేళలో ఎక్కువ ప్రయాణదూరం ఉండే రూట్లలో వందేభారత్ స్లీపర్ రైళ్లను నడపాలని నిర్ణయించాం. వీటిని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లో డిజైన్ చేశారు. ఇప్పటి వరకు భారతీయ రైల్వేలో ఉన్న సర్వీస్ల కంటే ఇవి వేగంగా ప్రయాణిస్తాయి. దీంతో ప్రయాణ సమయం రెండు గంటలు ఆదా అవుతుంది. తొలి దశలో పది రూట్లలో వీటిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని భారతీయ రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

కొత్త కారిడార్లు.. సరికొత్త బోగీలు

ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్ప్రెస్ చైర్కార్ రైళ్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య సర్వీస్లను అందిస్తున్నాయి. త్వరలో వందే మెట్రో రైలును కూడా తీసుకురానున్నట్లు సమాచారం. రైల్వే ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలో భాగంగా దాదాపు 40 వేల సాధారణ కోచ్లను అధునాతన వందేభారత్ ఎక్స్ప్రెస్ తరహా కోచ్లుగా మారుస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. దీంతో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.



## బిజెపి గెలుపే లక్ష్యంగా

# పనిచేయాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తలకు ఈటల రాజేందర్ దిశానిర్దేశం ఈ పార్లమెంట్ నియోజక వర్గాన్ని ఐదు క్లస్టర్లుగా ఏర్పాటు చేసుకుని ప్రతీ క్లస్టర్కూ అనుభవం కలిగిన నాయకులను ఇన్చార్జ్ను నియమించుకోవాలి. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్లు పార్లమెంట్ స్థానాల క్లస్టర్కు ధర్మారావు ను ఇన్చార్జ్గా రాష్ట్రనాయకత్వం నియమించడం జరిగింది. ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకూ, కొత్తగూడెం నుండి పరిగి, తాండూర్ వరకూ ప్రచారం చేయాలి. నేడు ఈ జిల్లా ఆ జిల్లా అనే తేడా లేకుండా, కులాలతో సంబంధం లేకుండా, ప్రతీ ఒక్కరూ మోదీ నాయకత్వాన్నే బలపరుస్తున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులు, మహిళలు ఎవ్వరూ చెప్పినా, ఏపార్టీ ప్రలోభాలకు లోను కాకుండా ప్రధాని మోదీకే ఓటు వేస్తామని చెప్తున్నారు. ప్రధాని మోదీజీ రాజకీయాలలో కొత్త ఒరవడి సృష్టించారు. 2014 నుండి ఇప్పటి వరకూ బీజేపీ, దాని మిత్రపక్షాలకు అధికారాన్ని అందించారు భారత ప్రజానీకం. 2019లో కూడా ప్రధాని మోదీ పరిపాలన చూసి, భారతీయులు ఎంతో విశ్వసించారు. ఆయన పరిపాలనలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంకా ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్ని ప్రజలకు నమ్మకం కలిగింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అబద్దపు హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తోంది. నాకు ఆర్థిక మంత్రిగా ఉన్న అనుభవంతో చెప్తున్నా. ఈ హామీలు అమలు చేయడం సాధ్యం కాదు. అబద్దపు హామీలతో పరిపాలన చేయలేరు. గతంలో గొప్ప ముఖ్యమంత్రిగా గొప్పలు చెప్పుకున్నకేసీఆరే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోయాడు. రుణమాఫీ చేయలేక, దళితబంధు అమలు చేయలేక చతికిలపడ్డాడు. నూటికి నూరుశాతం హామీలు అమలు చేసే పార్టీ బీజేపీనే. ప్రపంచంలో 2014లో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉండే భారతదేశం నేడు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో 5వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఇంతకంటే పరిపాలనకు నిదర్శనం ఏం కావాలి. ప్రపంచంలోనే శక్తివంతమైన ప్రధానమంత్రిగా పేరుతెచ్చుకున్నారు మోదీ. ప్రపంచ చిత్రపటంపై భారత గౌరవాన్ని, ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప ప్రధాని నరేంద్రమోదీ. తెలంగాణ ప్రజానీకానికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాంటి మచ్చ లేకుండా, అవినీతి ఆరోపణలు లేకుండా పదేళ్ల పాటు నిష్కళంకంగా దేశాన్ని పాలించిన ప్రధానిని మరోమారు గెలిపించుకుని, దేశాన్ని అభివృద్ధి చేసుకుందామని స్పష్టం చేశారు.



## ఉత్తరాఖండ్ అసెంబ్లీలో

# ఉమ్మడి పౌరస్మృతి బిల్లు

**ప్రవేశపెట్టిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి**

దేహ్రాదూన్: ఉమ్మడి పౌరస్మృతి దిశగా ఉత్తరాఖండ్లో మరో అడుగు పడింది. ఈ యూసీసీ బిల్లు మంగళవారం అసెంబ్లీ ముందుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దీన్ని ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే శాసనసభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చ జరిపిన అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇది ఆమోదం పొందితే స్వాతంత్ర్యానంతరం దేశంలోనే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలువనుంది. గోవాలో పోర్చుగీసు పాలన నుంచి ఉమ్మడి పౌరస్మృతి ఉంది. 2022లో ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భాజపా తన ఎన్నికల మేనిఫెస్టోలో యూసీసీని ప్రముఖంగా పేర్కొంది. అధికారంలోకి రాగానే సీఎం పుష్కర్సింగ్ ధామి.. దీనిపై కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు సుదీర్ఘ కసరత్తులు చేసింది. 70కి పైగా సమావేశాలు నిర్వహించి 60వేల మందితో మాట్లాడింది. ఆన్లైన్లో వచ్చిన 2.33 లక్షల సలహాలు, సూచనలను పరిశీలించింది. అనంతరం ముసాయిదాను రూపొందించి ఇటీవల సీఎంకు సమర్పించింది. ఇది అమల్లోకి వస్తే.. రాష్ట్రంలో మతాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే తరహా వివాహ, విడాకుల, భూమి, ఆస్తి, వారసత్వ చట్టాలు వర్తిస్తాయి.

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు

# 10వేలు జరిమానా



బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర హైకోర్టులో నిరాశ ఎదురైంది. 2022లో తనపై నమోదైన ఓ కేసును కొట్టియాలని అభ్యర్థిస్తూ ఆయన వేసిన పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రోడ్లను దిగ్బంధించి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారంటూ నమోదైన కేసులో సీఎం సిద్ధరామయ్యకు రూ.10వేలు జరిమానా విధించింది. ఈ జాబితాలో కాంగ్రెస్ సీనియర్ నేత రణ్దీప్ సూర్జేవాలాతో పాటు మంత్రులు ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి ఉన్నారు. అలాగే, మార్చి 6న ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుకావాలని ఆదేశించింది. గత భాజపా ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప తన గ్రామంలో పనులకు 40శాతం కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపిస్తూ సంతోష్ పాటిల్ అనే కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సీఎం రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది.

ఇందులోభాగంగా నాటి సీఎం బసవరాజ్ బొమ్మై నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధరామయ్యతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు మార్చ్ చేపట్టగా.. రోడ్లను దిగ్బంధించి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలన్న సీఎం సిద్ధరామయ్య అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు ప్రజా ప్రతినిధులు కూడా నిబంధనలు పాటించాలని సూచించింది.

## కులగణన చేపట్టిన తర్వాతే

# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- పూర్తి స్థాయిలో రిజర్వేషన్ల అమలుకు బీసీ మేధావులు గళమెత్తాలి
- అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలి
- వరంగల్, కరీంనగర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ 2024-25 బడ్జెట్ లో బీసీ సంక్షేమం కోసం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్, కరీంనగర్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 1931లో బ్రిటీష్ హయాంలో కులగణన జరిగిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి కులగణన చేపట్టినా సంబంధిత వివరాలను ప్రజల ముందు పెట్టలేదని చెప్పారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చుకునే సౌలభ్యం కల్పించాలని, తద్వారా జనాభా ఆధారంగా రాష్ట్రాల్లో రిజర్వేషన్లు చేసుకోవచ్చని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రిజర్వేషన్లు చేసుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం లేదని తప్పుబట్టారు.

నిరంతరం సుప్రీం తీర్పును చూపించి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించడంలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం పోరాటం చేయాలంటే తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉద్యమాలకు పెట్టింది పేరైన వరంగల్, కరీంనగర్ తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉందని గుర్తు చేశారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోకొట్లాడి బతుకమ్మకు రాష్ట్ర హోదా, నిరాహార దీక్ష చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సాధించామని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి దాదావు 20 వేల మంది యువతకు ఉద్యగ కల్పనకు దారిచూపామని, దేశవ్యాప్తంగా మహిళా బిల్లుపై చర్చకు ప్రేరేపించామని వివరించారు. బీఆర్ఎస్ నేత వీ ప్రకాశ్ మాట్లాడుతూ ఒక లక్ష్యంతో పోరాడే వాళ్లకు కులమతాలు ఉండవని తెలిపారు. లక్ష్యాన్ని పోరాటం చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీ అయిన పూలే దళితులు, అణగారిన వర్గాల కోసం జీవితాంతం అవిశ్రాంతంగా పనిచేశారని కొనియాడారు. ఎమ్మెల్సీ కవిత అమెరికాలో చదువుకొని మంచి భవిష్యత్తును వదిలిపెట్టుకొని ఉద్యమాల్లోకి వచ్చారని ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత బతుకమ్మను ఒక ఉద్యమ ప్రతీకగా మార్చారని చెప్పారు. కాబట్టి కులాలను, మతాలను చూపించి తమ కోసం పనిచేసేవాళ్లను దూరం చేసుకోవద్దని స్పష్టం చేశారు. ఆడబిడ్డగా, ఉద్యమకారిణిగా తాము ఎమ్మెల్సీ కవితను గౌరవిస్తామని, కానీ ఒక సామాజికవర్గానికి చెందిన మహిళాగా మాత్రం చూడబోమని తేల్చిచెప్పారు. కొంది మంది దుర్మార్గమైన ఆలోచనలను కడిగిపారేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీ ఉద్యమం నిర్మించడానికి ఎమ్మెల్సీ కవిత ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే, బీసీల సంక్షేమం కోసం, రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించడానికి కేసీఆర్ తీవ్రంగా కృషి చేశారని వివరించారు. తమ వంటి వారికి రాజకీయ పదవులు ఇచ్చారని, గతంలో ఏ పార్టీ ఇవ్వనన్ని పదవులు బీఆర్ఎస్ పార్టీ బీసీలకు ఇచ్చిందన్నారు. వరంగల్ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, బీఆర్ఎస్ నాయకులు వీ ప్రకాశ్, సుందర్ రాజు యాదవ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, భారత జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, రాష్ట్ర నాయకుడు దాస్యం విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి రాజేశం గౌడ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, రాజారాం యాదవ్, గుంజపడుగు హరి ప్రసాద్, వారాల శ్రీనివాస్, భారత జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ ఆయా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ టికెట్ రేసులో వినోద్ రెడ్డి

- సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసే ఛాన్స్
- గాంధీభవన్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు
- లోక్‌సభ నియోజకవర్గంలో స్థానికుడు కావడం ప్లస్ పాయింట్
- మూడున్నర దశాబ్దాల పార్టీ సేవ
- నిరంతరం జనమే యావ
- పార్టీలు మారని నైజం
- డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో రేవంత్ రెడ్డి పాలన ఉన్నదంటూ వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మరియు యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ విభాగాల ఇన్చార్జి ఎం ఆర్ జి వినోద్ రెడ్డి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మూడున్నర దశాబ్దాలకు పైగా ఆయన పార్టీకి వివిధ రూపాలలో సేవలందిస్తూ వస్తున్నారు. సివిల్ ఇంజనీరింగ్లో పట్టభద్రులైన వినోద్ రెడ్డి ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పిసిసి డెలిగేటుగా ఉన్నారు. ఇప్పటికే ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యునిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా పని చేశారు .తమిళనాడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా, ఏపీసీసీ కార్యవర్గ సభ్యుడిగా, ఏపీసీసీ కార్యదర్శి గా,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా, టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అదే విధంగా ప్రస్తుతం టి పి సి సి ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో రేవంత్ రెడ్డి పాలన జరుగుతున్నదని చెప్పారు. ప్రజలు ప్రతిపక్ష పాత్రలో కూర్చోని భారత రాష్ట్ర సమితి పార్టీకి అవకాశం ఇచ్చారని, విచ్చలవిడిగా ప్రవర్తించకుండా విపక్ష పాత్రను హుందాగా పోషించాలని వినోద్ రెడ్డి మరోవైపు కేటీఆర్ కు సూచించారు.

పార్టీలు మారకుండా కాంగ్రెస్ కోసం అంకితభావంతో చిత్తశుద్ధితో పని చేస్తూ వస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తనకే సికింద్రాబాద్ లోక్సభ కాంగ్రెస్ టికెట్ వస్తుందన్న విశ్వాసం హైకమాండ్ పై తనకు ఉన్నదని చెప్పారు. వాస్తవానికి సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోకి ఖైరతాబాద్, అంబర్పేట ,నాంపల్లి, ముషీరాబాద్, జూబ్లీహిల్స్, సనత్ నగర్, సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లు వస్తాయి ఈ ఏడు సెగ్మెంట్లలో వినోద్ రెడ్డికి మంచి పట్టు ఉంది. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి ఇప్పటికే పార్టీ సీనియర్ నేతలు శివశంకర్, అంజన్ కుమార్ యాదవ్, మనెమ్మ అంజయ్య ప్రాతినిధ్య వహించడం జరిగింది. 1989-94 లో రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తన రాజకీయ ప్రస్థానానికి వినోద్ శ్రీకారం చుట్టారు. చదువుకున్న రోజుల్లోనే విద్యార్థి నాయకుడిగా ,అనంతరం యువజన నాయకుడిగా ఎదిగారు.

కాంగ్రెస్ పార్టీలో 35 ఏళ్లుగా లెక్కకు మిక్కిలి పదవులు నిర్వహించారు .పలుమార్లు ఎమ్మెల్యే టికెట్ మిస్ అయ్యింది. పదవులు ఉన్నప్పుడు గర్వంగా ఉండడం ఆయనకు అలవాటు లేదు. పార్టీ ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా నిగర్వీగా ఉండడమే వినొద్రెడ్డికి ఇష్టం. 2021 నుంచి ఇప్పటిదాకా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ రికార్డు సృష్టించారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యుఐ విభాగాల కూడా ఇన్చార్జిగా ఉన్నారు .యువతకు మార్గదర్శకం చేయడంలో వినోద్ రెడ్డి దిట్ట అనడం అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలోనే సికింద్రాబాద్ నుంచి ఎంపీ టికెట్ రేసులో ఆయన అందరికన్నా ముందున్నారు.




## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ప్రొఫెసర్ కోదండరాం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. హైదరాబాదులో జరిగిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగవ జాతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ హితం కోసం పని చేస్తారని గుర్తు చేశారు. జర్నలిస్టులు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు జర్నలిస్టుల సమస్యలపై ఏమాత్రం చొరవ తీసుకోలేదన్నారు చిన్న పత్రికల విషయంలో 339 జీవోను జారీ చేసిందని తద్వారా చిన్న పత్రికలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి అని అన్నారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డు విషయంలో ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ గౌరవాధ్యక్షులు విశ్వనాథ్, నాయకులు కృష్ణారెడ్డి ఎండి యూస్ఫుద్దీన్ ఖాద్రీ, రత్న పటేల్ యాదగిరి ఎండి నజీరుద్దీన్ ఖాద్రి మహమ్మద్ జలాల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## గావ్ ఛలో కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తలపెట్టిన గావ్ చెలియా అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం మంగళ వారం రంగారెడ్డి (జిల్లా) మహేశ్వరం (మండలం) అమీర్పేట్ గ్రామంలో గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కిషన్ రెడ్డి పూలమాలలు వేశారు స్వాగతం పలికారు.

## నేడు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం శాశ్వత భవనానికి శంఖుస్థాపన

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అమరావతి పరిధిలోని రాయపూడి గ్రామంలో బుధవారం ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి విజయవాడలో ప్రాంతీయకేంద్రం శాశ్వత భవన నిర్మాణానికి సంకల్పించింది. దీనికోసం అమరావతి, రాయపూడి గ్రామంలో ప్రభుత్వం నుండి భూమిని కొనుగోలు చేసి, ఫిబ్రవరి 7న భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా ఆన్లైన్ వేదికగా శంఖుస్థాపన చేయనున్నారని విజయవాడ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ కే సుమలత పేర్కొన్నారు. దీనితో పాటు దేశంలోని మరో ఆరు ప్రాంతీయ కేంద్రాల శాశ్వత భవనాల ప్రారంభోత్సవం కూడా ఆన్లైన్ విధానంలో ఇగ్నో కులపతి ఆచార్య నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నారు. విజయవాడ ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ కె. సుమలత ఆధ్వర్యంలో రాయపూడి గ్రామంలో జరిగే భూమిపూజ కార్యక్రమంలో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు, ఒడిశాలోని అన్గుల్ ప్రాంతీయ కేంద్ర సంచాలకులు, డాక్టర్ మనోజ్ కుమార్ దాస్ అతిథులుగా పాల్గొంటున్నారని సుమలత తెలిపారు. భూమిపూజ అనంతరం సిపిడబ్ల్యూడి కార్యాలయంలో నిర్వహించబోయే కార్యక్రమంలో ఇగ్నో అధికార్లు, సిపిడబ్ల్యూడి ఇంజనీర్లు, ఇగ్నో అధ్యయనకేంద్రాల ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అంతర్జాల వేదికగా ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో సిపిడబ్ల్యూడి ముఖ్య ఇంజనీరు ఎమ్. వెంకటేశ్వరరావు, కార్య నిర్వాహక ఇంజనీరు, కె. కృష్ణకిశోర్, ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్ర ఉప సంచాలకులు డాక్టర్ ప్రసాద్ బాబు, సహాయ కులసచివులు సి. బాలచందర్ తదితరులు పాల్గొంటున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

# జగన్‌ను నమ్ముకుంటే జైలుకే



**● ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాంక్ అవ్వాలి ● చనిపోయిన తండ్రిపై ఎఫ్ఐఆర్ వేసుకోమని చెప్పిన వ్యక్తి జగన్ ● తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

**● చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో రా..కదలిరా సభ**

**● సీఎం జగన్‌పై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించిన చంద్రబాబు నాయుడు**

**● పులివెందుల పంచాయితీ అంటూ జగన్, షర్మిల అంశం ప్రస్తావన**

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి సీఎం జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏర్పాటుచేసిన రా.. కదలిరా సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అన్యాయం చేసిన భస్మాసురుడిని ఓటు ద్వారా భస్మం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాంక్ అవ్వాలి. జగన్ను నమ్ముకుంటే జైలుకు వెళ్లాల్సి వస్తుంది జాగ్రత్తగా ఉండాలని వాలంటీర్లను కోరుతున్నా. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఉద్యోగాలు తీసేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. కావాలనే వారిలో అభద్రతాభావం సృష్టిస్తున్నారు. వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తే మేం వ్యతిరేకం కాదు. కానీ, వైసీపీ కి సేవ చేస్తే మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వాలంటీర్లకు రాజకీయాలొద్దు. మంచి పనులు చేసేవారికి సహకరిస్తామని చంద్రబాబు నాయుడు అన్నారు.

**భవిష్యత్లో విద్యుత్ ఛార్జీలు పెంచం**

భవిష్యత్లో కోతలు లేని నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నా. పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలనేది నా జీవిత ఆశయం. పెరిగిన సంపద పేదలకు చేరాలనేది నా సంకల్పం. తెలుగు జాతి ప్రపంచంలో నంబర్వన్గా ఉండాలి. రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిస్తున్నా. వైసీపీ ప్రభుత్వం వేధింపులు తట్టుకోలేక గల్లా జయదేవ్ రాజకీయాలు వదులుకున్నారు. రాజకీయ కక్షలతో పరిశ్రమలు తరిమేయడం బాధాకరం. దేశంలో 24శాతం నిరుద్యోగంతో ఏపీ అగ్రస్థానంలో ఉంది. యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చేవరకు యువతకు రూ.3వేలు భృతి ఇస్తామని హామీ ఇచ్చారు.

**అడ్డంగా దోచేసిన వ్యక్తి జగన్**

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏర్పాటు చేసిన రా.. కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆవేశపూరిత ప్రసంగం చేశారు. సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పులివెందుల పంచాయితీ ఒకటి తయారైందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అడ్డంగా దోచేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అంటూ ఆరోపించారు. వైఎస్సార్ చనిపోయాక మొత్తం అవినీతి బయటికి వచ్చింది. రూ.42 వేల కోట్ల మేర అవినీతి జరిగిందని సీబీఐ చెప్పింది. ఆ సమయంలో కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్ ప్రయత్నించాడు. చనిపోయిన తన తండ్రిపై ఎఫ్ఐఆర్ వేసుకోమని చెప్పాడు. తనకేమీ సంబంధం లేదని అన్నాడు. జగన్ జైల్లో ఉన్నప్పుడు నేను పాదయాత్ర చేస్తుంటే, నాకు కౌంటర్ గా తన చెల్లితో పాదయాత్ర చేయించాడు. 2019 ఎన్నికల ముందు బాబాయ్ ని గొడ్డలితో చంపింది ఎవరు? సానుభూతి పొందింది ఎవరు? కోడికత్తి శ్రీను ఘటన ఏమైంది? కోడికత్తి ఘటనలో శ్రీను మాత్రం ఐదేళ్లుగా జైల్లో ఉంటే, బాబాయ్ ని చంపిన వ్యక్తి మాత్రం రోడ్డుపై తిరుగుతున్నాడు. ఆ రోజు కుటుంబాన్నే మోసం చేశాడు. వివేకా కూతురుపైనే కేసులు పెట్టే పరిస్థితికి వచ్చాడు. ఇప్పుడు చెల్లెలు తిరగబడింది. ఆస్తిలో వాటాల పంపకం సరిగా జరగలేదు. దీనిపై అడిగితే ఇవ్వను పొమ్మన్నాడు. వాళ్లు వాళ్లు కొట్టుకుని ఇప్పుడు రోడ్డెక్కే పరిస్థితికి వచ్చారు.

అంతఃపుర రహస్యాలన్నీ బయటికి వస్తున్నాయి. పులివెందుల పులి అని చెప్పుకునే ఈ జగన్ మోహన్ రెడ్డి ఆనాడు రాత్రికి రాత్రి తన బావ అనిల్ ను, భార్యను ఢిల్లీకి రాయబారం పంపి, సోనియా గాంధీ కాళ్లు పట్టుకుని బెయిల్ తెచ్చుకున్నాడు. నేడు జగన్ మనల్ని విమర్శిస్తున్నాడు. మీరు, మీ చెల్లెలు వ్యవహారం ఇది. పులివెందులకు సంబంధించిన వ్యవహారం ఇది. మాకు సంబంధంలేదు. ఆ రోజు పాదయాత్ర చేయమని మేం చెప్పామా? నువ్వే చేయించుకున్నావు. ఆస్తుల పంపకం గురించి మేం చెప్పామా. మీరే పంపకం చేసుకున్నారు. మీ బాబాయిని మీరే చంపుకున్నారు. చివరికి నాపై అపవాదు వేయాలని ప్రయత్నించి విఫలమయ్యారు తప్ప మీరేమీ చేయలేక పోయారు. మీ కుటుంబ వ్యవహారాన్ని రాష్ట్ర వ్యవహారంగా చిత్రీకరించే పరిస్థితికి వచ్చారని చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో హింసా రాజకీయాలు పెరిగి పోయాయని, రాష్ట్రంలో ఉపాధి లేకపోవడంతో ప్రజలు పొరుగు ప్రాంతాలకు వలస వెళ్లే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ పరిస్థితిలో మార్పు తెస్తామని



చెప్పారు. తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిస్తున్నా. రాతియుగం వైపు వెళ్లకుండా స్వర్ణయుగం వైపు వెళదామని అన్నారు. ఓడిపోతామని తెలియడంతో జగన్ మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీని ఇంటికి పంపడానికి ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాంక్ కావాలని పిలుపునిచ్చారు.

**వాలంటీర్లకు తాము వ్యతిరేకం కాదు**

వాలంటీర్లకు తాము వ్యతిరేకం కాదని, వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తున్నంత కాలం తమకేమీ అభ్యంతరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కానీ, వాలంటీర్లు వైసీపీకి సేవ చేస్తే మాత్రం వదిలిపెట్టబోమని హెచ్చరించారు. జగన్ ను నమ్ముకుంటే వాలంటీర్లు జైలుకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీరు ఉద్యోగాలు తీసేస్తామని చెబుతున్నారని, తద్వారా వాలంటీర్లలో జగన్ అభద్రతా భావాన్ని కలిగిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

చార్జీలు పెంచకుండా అంతరాయాల్లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. జే బ్రాండ్ తో రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తున్నారని, జగన్ కు ఇంకా ధనదాహం తీరలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మద్యం ధరలు పెంచకుండా, నాణ్యమైన మద్యం తీసుకువస్తామని చెప్పారు. ఏపీలో మద్యపాన నిషేధం అమలు చేయకపోతే ఓటు అడగను అన్నారు. అదే మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తీసుకువచ్చారని చంద్రబాబు ఆరోపించారు. జగన్ రాష్ట్రాన్ని దోచేసిన బకాసురుడు అని, ఒక్క చాన్స్ అని మీ నెత్తిన చేయి పెట్టిన భస్మాసురుడు అని అభివర్ణించారు. మనకు అన్యాయం చేసిన ఈ భస్మాసురుడిని ఓటు ద్వారా భస్మం చేయాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రిని సస్పెండ్ చేసే రోజు దగ్గర్లోనే ఉంది



**● ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పలేకున్నారు ● పల్లెల్ని అభివృద్ధి చేయలేకపోతున్నామన్న బాధతోనే అధికార పార్టీ సర్పంచ్‌లు కూడా ముఖ్యమంత్రికి ఎదురు తిరిగారు ● అరెస్ట్ చేసిన సర్పంచ్‌లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయించి, వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి ● శాసనసభ నుంచి సస్పెండ్ అయిన అనంతరం మీడియాతో మాట్లాడిన తెలుగుదేశం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలపై సభలో చర్చ చేపడితే తన బాగోతం బయట పడుతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేయించాడని టీడీపీ శాసన సభ్యులు ఆరోపించారు. స్పీకర్ వెన్నెముక లేకుండా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి చెప్పిందే తనకు వేదం అన్నట్టుగా సభను నడుపుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం గొంతెత్తిన టీడీపీ సభ్యుల్ని అన్యాయంగా సస్పెండ్ చేసిన ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని ప్రజలు రాష్ట్రం నుంచే సస్పెండ్ చేసే రోజు దగ్గర్లోనే ఉంది. ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన జగన్ రెడ్డి, పెత్తనమంతా వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అప్పగించి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పెరిగిన నిత్యావసరాల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచిన ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వం వేస్తున్న వివి ధ రకాల పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మరోపక్క ఈ ముఖ్యమంత్రి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేసి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ,14 మరియు 15వ ఆర్థిక సంఘం స్థానిక సంస్థల అభివృద్ధికి కేటాయించిన నిధుల్ని కూడా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. మూర్ఖత్వం, మొండితనంతో జగన్ రెడ్డి కేంద్రప్రభుత్వ చట్టాలను కూడా తుంగలో తొక్కి స్థానిక సంస్థలకు దక్కాల్సిన వేలకోట్లను రాష్ట్రఖజానాకు మళ్లించారన్నారు. కేంద్రం చేసిన చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే నిధులు పంచాయతీలకు వెళ్లాలి. కానీ జగన్ రెడ్డి తన మూర్ఖత్వం, మొండితనంతో కేంద్ర ప్రభుత్వ చట్టాలు కూడా తుంగలో తొక్కి స్థానిక సంస్థలకు దక్కాల్సిన వేలకోట్లను రాష్ట్రప్రభుత్వ ఖజానాకు జమ చేయించాడు. అమృత్, జల్ జీవన్ మిషన్ కు కేటాయించిన నిధులు ఏమ య్యాయో కూడా తెలియదు. కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన నిధులకు ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కూడా రాష్ట్రప్రభుత్వం ఇవ్వలేదు. ప్రజలతో ఎన్నుకోబడి చివరకు పంచాయతీలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలకు సమాధానం చెప్పుకోలేక సర్పంచ్ లు ప్రభుత్వంపై ఎదురుతిరిగారు. స్థానిక సంస్థలకు ఎన్నికైన వారిలో 90శాతం వైసీపీకి చెందినవారే. అయినా కూడా జగన్ రెడ్డి వారికి నిధులు ఇవ్వకుండా వాలంటీర్లతో పెత్తనం చేయిస్తూ, పంచాయతీల్లో ఎలాంటి అభివృద్ధికి ఆస్కారం లేకుండా చేశాడు. ఆఖరికి బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేక సర్పంచ్ లు ఏమిటి మాకీ ఖర్మ అనుకునే పరిస్థి తి తీసుకొచ్చారని చెప్పారు.

**ప్రజలచే ఎన్నుకోబడిన తమకు న్యాయం చేయమని కోరిన సర్పంచ్ లపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించడం అమానుషం..అన్యాయం**

తమకు న్యాయం చేయమని సర్పంచ్ లు ఆందోళనకు దిగితే వారిపై పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించి పోలీస్ స్టేషన్లకు తరలించడం అమానుషం, అన్యాయం. ప్రజ లకు సేవచేయడానికి నియమించిన బడిన వాలంటీర్ వ్యవస్థను జగన్ రెడ్డి, తన పార్టీ అనుబంధ విభాగంగా మార్చాడు. వైసీపీ సభలకు జనం రాకపోతే వాలంటీర్ల తో బెదిరించి తీసుకొస్తున్నారు.

## నాటక రంగంలో

# వీధి నాటకాలది ప్రత్యేక స్థానం

**● నేటి నుంచి భారత్ రంగస్థల మహోత్సవ్ వేడుకలు ● నాటక రంగంకు పూర్వ వైభవం రావాలంటే నాటక మహోత్సవాలు పెద్ద సంఖ్యలో నిర్వహించాలి ● కందుకూరి, గురజాడ,జే చిలకమర్తి తదితర ఎందరో మహానుభావుల వల్లే నాటక రంగం ఉన్నత శిఖరాలకు చేరుకుంది ● పూర్వం ప్రజానీకానికి నాటకమే ప్రధాన వినోద సాధనం ● రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : నాటక రంగం పూర్వవైభవం సంతరించుకోవాలంటే ఇలాంటి నాటక మహోత్సవాలు పెద్ద సంఖ్యలో జరగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. న్యూ ఢిల్లీకి చెందిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 25వ భారత్ రంగస్థల మహోత్సవాలు 2024 అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 1 నుంచి 21 వరకు దేశవ్యాప్తంగా 15 నగరాల్లో నిర్వహిస్తున్న నాటక మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నుంచి ఆదివారం వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎంపికచేయబడిన అత్యుత్తమ ఆరు నాటికల ప్రదర్శన ప్రతి రోజూ సాయంత్రం ప్రదర్శించనున్నారు. నాటక మహోత్సవాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన విజయవాడలో రెండవ సారి జాతీయ స్థాయి నాటక మహోత్సవాలు జరగటం అభినందనీయమన్నారు. పూర్వం మన జీవితంలో నాటికలు ఒక భాగమైపోయాయన్నారు. శ్రమజీవుల కష్టాలను మరిచి ఉల్లాసపరటానికి, మంచి వైపు మానవుడు పయనించటంలో భాగంగా ఆలోచనాత్మక నాటికలు నిలిచాయని మల్లాది విష్ణు గుర్తుచేశారు. మన రాష్ట్రంలో నాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. సామాజిక అంశాలతో కూడిన నాటకాల వలన ఆలోచనా శక్తి పెరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు.

కందుకూరి, గురజాడ, చిలకమర్తి తదితర మహానుభావులు అప్పటి సమాజంలో నెలకొన్న సమాజ రుగ్మతలపై కలం ఎక్కుపెట్టారని, తమ నాటికల ద్వారా ఆలోచింపచేసి వారిని ఆలోచనాత్మకంగా అడుగులు వేసే విధంగా పరివర్తన తీసుకురాగలిగారన్నారు. నాటక రంగాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత్ రంగస్థల మహోత్సవ్ ల నిర్వహణతో దేశంలోని ఇతర రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందన్నారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా మన దేశంలో ఆరు దశాబ్దాలకు పైగా విశేష సేవలు అందిస్తున్నదని



కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్. కె. శ్రీనివాసరావు అన్నారు. మన దేశంలో నాటక రంగానికి చేయుత నందించటంలో, నాటక రంగాన్ని ఉన్నత స్థితికి చేర్చటంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పాత్ర ఎనలేనిదన్నారు. నాటికలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఇప్పటికీ నాటికలకు ఆదరణ లభిస్తుండటం ఎంతో అభినందనీయమన్నారు. ప్రేక్షకులను ఆకట్టుకునే నాటికలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. అప్పుడే నాటక రంగానికి పూర్వ వైభవం సిద్ధిస్తుందన్నారు. భారత్ రంగస్థల మహోత్సవ్ లో భాగంగా మొదటి రోజు ఎన్. డీ. రిపర్టరీ కంపెనీ, న్యూఢిల్లీ వారి మై రి మె కా సె కహా నాటకంను ప్రదర్శించారు. ఈ నాటకానికి ఆధారం విజయదాన్ దేతా రాసిన దువిధ కథ. సమాజంలో స్త్రీ తన కోరికలు, భావోద్వేగాలు, సామాజిక నిబంధనల మధ్య పడే సంఘర్షణే ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని నాటకం ప్రదర్శించారు. నాటకం ఆద్యంతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ముందుగా ముఖ్య అతిథులను శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా రెస్పెక్టరీ చీప్ రాజేష్ సింగ్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మల్లికార్జునరావు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా అసిస్టెంట్ ప్రొఫెసర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గిరాలలో నిజం గెలవాలి యాత్ర

### భువనేశ్వరికి ఘనస్వాగతం

దుగ్గిరాల, సూర్య బ్యూరో ప్రతినిధి : నిజం గెలవాలి యాత్రలో భాగంగా గుంటూరు జిల్లా దుగ్గిరాలలో నారా భువనేశ్వరి పర్యటించారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఆ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. దుగ్గిరాలకు వచ్చిన భువనేశ్వరికి మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. కన్నెగంటి మోహన్రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ తరవున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం శౌరి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

### జగన్ ఎమ్మెల్యేలను బదిలీ చేస్తే..

## వారు ఓట్లు బదిలీ చేస్తున్నారు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల జాబితా రూపకల్పనలో భారీగా అవకతవకలు జరిగాయని, వాలంటీర్ల సాయంతో టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ఈ అంశాలపై ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో బీసీ జనగణన పేరుతో వాలంటీర్లు వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం జగన్ ఎమ్మెల్యేల బదిలీలు చేపడితే.. వారు ఓటర్ల బదిలీలు చేస్తున్నారు. గంపగుత్తగా ఓటరు బదిలీ దరఖాస్తులు దాఖలు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎన్నికలు పారదర్శకంగా ఎలా నిర్వహించగలరని ప్రశ్నించారు.

### కేసుల కోసమే జగన్, విజయసాయి బీజేపీకి లొంగారు



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణికం ఠాగూర్ రాజ్యసభ ఛైర్మన్కు ఫిర్యాదు చేశారు. సోమ వారం రాజ్యసభలో మాట్లాడుతూ తనపై అసత్య ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లోక్సభ సభ్యుడి గురించి రాజ్యసభలో మాట్లాడటం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీ ఇచ్చింది భారత ప్రధాన మంత్రి. ఆ హామీని అమలు చేయ నందుకు ప్రధాని నరేంద్ర మోడీని విజయ సాయిరెడ్డి ప్రశ్నించడం లేదు. 2019 నుంచి దాదావు అన్ని బిల్లులు జగన్ మద్దతుతోనే ఆమోదం పొందాయి. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విపక్షాలన్నీ బహిష్కరిస్తే ఆయన మాత్రం హాజర య్యారు. అన్ని ప్రజా వ్యతిరేక బిల్లుల ఆమోదానికి మద్దతుగా నిలిచారు. ప్రత్యేక హోదా సాధనకు 15 సార్లు అవకాశం వచ్చినా వైసీపీ చేజార్చుకుంది. సభలో బిల్లులకు మద్దతు ఇస్తారు. బయటికి వచ్చి వ్యతిరేకంగా మాట్లాడుతారు. జగన్ బీజేపీ కి ఏటీఎంలా మారారు. వీటన్నింటికి కారణం విజయసాయిరెడ్డి. కేంద్రానికి వైకాపా మద్దతుగా నిలవడం వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు. వారిద్దరి వ్యక్తిగత అవసరాలు, సీబీఐ కేసుల కోసం మాత్రమే బీజేపీకి లొంగిపోయారని మాణికం ఠాగూర్ విమర్శించారు.

### ఎంపీ పోటీ రేసులో

## మాజీ కేంద్ర మంత్రి సర్వే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాబోయే పార్ల మెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు అధిక మయ్యారు. మంగళ వారం సీఎం రెవంత్ రెడ్డి అధ్య క్షతన గాంధీభవన్ లో పీఈసీ సమావేశం జరిగింది. 17 పార్లమెంట్ స్థానాలకు మొత్తం 309 అప్లికేషన్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరంగల్ (ఎస్సి ) సర్వే సత్యనారాయణ ,మోతుకుపల్లి నర్సింహులు , సిరిసిల్ల రాజయ్య లు పోటీలో ఉండే అవకాశం ఉంది. నాగర్ కర్నూల్ (ఎస్సి), సంపత్ కుమార్, మల్లు రవి, చారకొండ వెంకటేష్ లు పోటీలో ఉండగా ఆదిలాబాద్ (ఎస్టీ), నరేష్ జాదవ్, సేవాలాల్ రాథోడ్ పోటీ పడుతున్నారు. మహబూబాబాద్ (ఎస్టీ), బలరాం నాయక్, బెల్లయ్య నాయక్, విజయా భాయి పోటీ పడుతుండగా ఖమ్మం (జనరల్), రేణుక చౌదరి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, విహెచ్, మల్లు నందిని, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, (సోనియా గాంధీ) లు పోటీ చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ (జనరల్), సమీర్ ఉల్లా , సూరం దినేష్ , ఆనంద్ రావు (ఎంబిటి కి పొత్తులో ఇచ్చే ఛాన్స్) అవకాశం ఉండగా కరీంనగర్ (జనరల్), ప్రవీన్ రెడ్డి, రుద్ర సంతోష్ కుమార్, నేరెళ్ల శారద, కటకం మృత్యుంజయం పోటీలో ఉన్నారు. పెద్దపల్లి (ఎస్సి ) వెంకటేష్ నేతకాని, గడ్డం వంశీ , పెర్క శ్యామ్, రామిళ్ళ రాధిక పోటీలో ఉండగా నిజామాబాద్ (జనరల్) ఈరవత్రి అనిల్, జీవన్ రెడ్డి (ఎమ్మెల్సీ), సునీల్ రెడ్డి (ఆరెంజ్ ట్రావెల్స్ ) సీటు ఆశిస్తున్నారు. మెదక్ (జనరల్) జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావు, భవాని రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు లు పోటీ పడుతుండగా.. జహీరాబాద్ (జనరల్), సురేష్ షెట్కార్, త్రిష (మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె ) టికెట్ ఆశిస్తున్నారు. మల్కాజిగిరి (జనరల్) బండ్ల గణేష్ ,హరివర్ధన్ రెడ్డి, సర్వే సత్యనారాయణ పోటీలో ఉండగా, సికింద్రాబాద్ (జనరల్) సి ఎ వేణుగోపాల్ స్వామి, డాక్టర్ రవీందర్ గౌడ్, విద్యా స్రవంతి, అనిల్ కుమార్ యాదవ్ లు టికెట్ ఆశిస్తుండగా చేవెళ్ల (జనరల్) చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి, దామోదర్ అవేలీ, కేల్ఆర్, మల్ రెడ్డి రామిరెడ్డి లో ఉన్నారు. మహబూబ్ నగర్ (జనరల్) వంశీ చంద్ రెడ్డి, జీవన్ రెడ్డి (ఎంఎస్ఎన్ ఫార్మా), జిల్లెల ఆదిత్య రెడ్డి, సీతాదయాకర్ రెడ్డి పోటీలో ఉండగా నల్గొండ (జనరల్) జానారెడ్డి, రఘువీర్ రెడ్డి (జానారెడ్డి కొడుకు), పటేల్ రమేష్ రెడ్డి రేస్ లో ఉండగా భువనగిరి (జనరల్) చామల కిరణ్ కుమార్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, కైలాష్ నేత, కీర్తి రెడ్డి, సూర్య పవన్ రెడ్డి పోటీ పడుతున్నారు.

# ఆపరేషన్ వాలెంటైన్ నుంచి గగనాల సాంగ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' ఫస్ట్ సింగిల్ వందేమాతరం అన్ని వైపుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. మ్యూజికల్ జర్నీని ప్రారంభించడానికి ఇది సరైన పాటగా నిలిచింది. జాతీయ అంశాలు, ఇంటెన్స్ యాక్షన్తో పాటు, సినిమాలో మెస్మరైజింగ్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది. సినిమా రొమాంటిక్ లేయర్ని చూపించడానికి, మేకర్స్ రెండవ సింగిల్-గగనాల ను గ్రాండ్ గా లాంచ్ చేశారు, ఫస్ట్ సింగిల్ కంపోజిషన్తో అందరినీ ఆకట్టుకున్న మిక్కీ జె మేయర్, గగనాల పాట కోసం ఒక ఆకర్షణీయమైన రొమాంటిక్ మెలోడీని అందించాడు. లీడ్ పైర్ వరుణ్ తేజ్, మానుషి చిల్లర్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న లవ్ బర్డ్సగా మెస్మరైజింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించగా, అర్మాన్ మాలిక్ ఆకట్టుకునేలా పాడారు. ఆకర్షణీయమైన విజువల్స్ ఉన్న పాటతో సంగీత ప్రియులు వెంటనే ప్రేమలో పడతారు. సాంగ్ లాంచ్ ఈవెంట్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఆనందంగా వుంది. పాట కంటే సినిమా మరో స్థాయిలో వుంటుంది. మనందరికీ ఫ్యామిలీస్, ఫ్రండ్స్ వుంటారు. ఒకరిని ఒకరం జాగ్రత్తగా చూసుకుంటాం. కానీ దేశాన్ని కాపాడే సైనికుడు 130కోట్ల మందిని తన కుటుంబంగా భావించి తన కర్తవ్యాన్ని నిర్వహిస్తాడు. అలాంటి సైనికుల కోసం, వాళ్ళు చేసిన త్యాగాల కోసం, వాళ్ళ కథని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే గొప్ప ఉద్దేశంతో 'ఆపరేషన్ వాలెంటైన్' చేశాం. థియేటర్స్ లో మన దేశానికి రియల్ సూపర్ హీరోస్ అయిన వారి కథని చూసి ప్రేక్షకులంతా చాలా గర్వంగా ఫీలౌతారు. ఆపరేషన్ వాలెంటైన్ మార్చి 1న థియేటర్స్ లోకి వస్తుంది. తప్పకుండా చూడండి. మీ అందరికీ నచ్చుతుందని గర్వంగా చెబుతున్నాను. జై హింద్ " అన్నారు.

# ట్రూ లవర్ సినిమా లవర్స్ అందరికీ నచ్చేలా ఉంటుంది

ప్రతి రోజు పండగే, ట్యాక్సీ వాలా, బేబి వంటి బ్లాక్ బస్టర్, కల్ట్ సినిమాలతో టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్గా పేరు తెచ్చుకున్నారు ఎస్ కేఎన్. ఆయన తన స్నేహితుడు, స్టార్ డైరెక్టర్ మారుతితో కలిసి మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటించిన తమిళ మూవీ లవర్ ను ట్రూ లవర్ పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. విభిన్న ప్రేమ కథతో దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ట్రూ లవర్ సినిమాను ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా సినిమాలోని హైలైట్స్ తెలిపారు నిర్మాత ఎస్ కేఎన్. మాది చిన్న సినిమా. చిన్న రిలీజ్. ఈగిల్ తో పోటీ పడే పెద్ద సినిమా కాదు. అయినా హంబుల్ గా అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న నిర్ణయాన్ని తీసుకుని ఈ నెల 10వ తేదీన ట్రూలవర్ రిలీజ్ చేస్తున్నాం.



రాజా సాబ్ సినిమాను మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఆ టీమ్ లో నేనూ ఉన్నాను. ఆ సంస్థ మా ఫ్రెండ్లీ బ్యానర్ లాంటిదే. చిన్నా, పెద్దా అన్ని సినిమాలు బాగుండాలి. అన్ని సినిమాలు మంచి సక్సెస్ కావాలి. అప్పుడే ఎక్కువమంది టెక్నీషియన్స్ కు పని దొరుకుతుంది. ఒక ఫ్రెండ్ ద్వారా ట్రూ లవర్ సినిమా మా దృష్టికి వచ్చింది. ఆయన మారుతిని కలిసి సినిమా చూడమని అన్నాడు. మారుతి నాకు చెప్పి నువ్వూ రా ఇద్దరం మూవీ చూద్దాం అన్నాడు. మా ఇద్దరికీ మూవీ నచ్చింది. దాంతో తెలుగులో చేద్దామని నిర్ణయించాం. ట్రూలవర్ ను మా ప్రీవియస్ మూవీ బేబితో పోల్చలేం. రెండు వేర్వేరు తరహా మూవీస్. ఈ సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు తమతో పోల్చుకుంటారు. ప్రేమలో ఉన్న యువతకు రీచ్ అయ్యే సబ్జెక్ట్ ఇది. లవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సినిమాలో దర్శకుడు చూపించాడు. తను ఎంచుకున్న కథకు డైరెక్టర్ పూర్తి న్యాయం చేశాడు. నేను స్ట్రైట్ సినిమాలు చేసేందుకే ఇష్టపడతాను. అది పూర్తిగా నా ప్రోడక్ట్ గా ఉంటుంది. కానీ ఇలాంటి మంచి పాయింట్స్ తో సినిమా వచ్చినప్పుడు కూడా అవి అట్రాక్ట్ చేస్తుంటాయి. నా స్నేహితుడు బన్నీవాస్ డిస్ట్రిబ్యూషన్ కు ముందుకొచ్చాడు. ఇవాళ మిగతా భాషల సినిమాలు ఎలా ఉన్నాయి అనేది రిలీజైన గంటల్లో తెలిసిపోతోంది. అందుకే అక్కడా ఇక్కడా ఒకే డేట్ కు రిలీజ్ చేస్తేనే మంచిది. మేము 2018 సినిమా ఇక్కడ థియేటర్స్ లో రిలీజ్ చేయగానే...మలయాళంలో ఓటీటీ లోకి వచ్చింది. లవ్ టుడే సినిమా కూడా అలాగే ఇక్కడ థియేటర్స్లో ఉండగానే ఓటీటీలోకి వచ్చింది. ఒకేసారి రిలీజ్ చేసుకోకుంటే ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. ఏ రిలేషన్ లోనైనా నమ్మకం అనేది పునాదిగా ఉంటుంది. ఉండాలి. ట్రూ లవర్ సినిమాలో మెయిన్ పాయింట్ అదే. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చాలా స్ట్రైకింగ్ గా అనిపించాయి. అవి చూసే సినిమా సక్సెస్ ను బిలీవ్ చేశా.

# రాజధాని ఫైల్స్ థియేట్రికల్ ట్రైలర్

శ్రీమతి హిమ బిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశం కర్ నిర్మించిన చిత్రం 'రాజధాని ఫైల్స్'. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొం దిన ఈ చిత్రంతో అఖిలన్, వీణ నటు లుగా పరిచయం అవుతున్నారు. ప్రము ఖ నటులు వినోద్ కుమార్, వాణీ విశ్వనాథ్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే పోస్టర్స్ ద్వారా ఆసక్తిని పెంచిన ఈ చిత్రం ట్రైలర్ని విడుదల చేశారు. వాస్తవ పరిస్థితు లని అద్దం పడుతూ, రాజధాని కోసం తమ భూముల్ని త్యాగం చేసిన



వేలాది రైతుల ఆవేదనను ఎంతో సహజంగా, అందర్నీ ఆలోచింపజేసేలా ప్రజెంట్ చేసిన ట్రైలర్ ఆద్యం తం ఆకట్టుకుంది. '140 కోట్ల మంది జనాభా ఉన్న మన దేశానికి ఒక్క రాజధాని, 6 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రానికి 4 రాజధానులా, ఇది రాజ్యాంగ బద్ధమా, వ్యక్తిగత ద్వేషమా' ఏడాది కాక పోతే.. నాలుగేళ్ళకైనా చదును చేస్తాం.. పంటలు పండిస్తాం.. రైతు లంరా..మనం ఒక పాదయాత్ర చేయబోతున్నాం.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు.. మహా పాదయాత్ర అనే డైలాగులు చాలా పవర్ ఫుల్గా వున్నాయి.

# ఓజీ డేట్ ఫిక్స్.. గెట్ రెడీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సుజిత్ దర్శకత్వంలో చేస్తున్న ఓజి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవ సరం లేదు. మాఫియా బ్యాక్ డ్రాప్లో తెరకె క్కుతున్న ఈ సినిమా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని ఫ్యాన్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు. ఆర్ఆర్ఆర్ లాంటి బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలను తెరపైకి తీసుకువచ్చిన ప్రముఖ నిర్మాత డివివి దానయ్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సం బంధించిన షూటింగ్ పనులు కూడా శరవేగంగా కొనసాగుతూ ఉన్నాయి. పవన్ కళ్యాణ్ మరొకవైపు రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ కూడా దర్శకుడు సుజిత్ అతనితో అవసరం లేని సన్ని వేశాలను చకచకా పూర్తి చేస్తూ ఉన్నాడు. పవన్ కళ్యాణ్ అందుబాటులో ఉన్న ప్పుడే అతనికి సంబంధించిన సీన్స్ ను షూట్ చేస్తున్నారు. అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నా డంటే.. అనే డైలాగ్ మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. ఏమాత్రం కన్ఫ్యూజన్ లేకుండా యువ దర్శకుడు పక్క ప్రణాళికతో ఈ సినిమాను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తూ ఉన్నాడు. ఇక ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా మరొకవైపు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక సినిమాకు సంబంధించిన విడుదల డేట్ పై చాలా రోజులుగా అనేక రకాల గాసిప్స్ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. మొత్తానికి ఇటీవల చిత్ర నిర్మాతలు ప్రత్యేకంగా ఒక అఫీషియల్ పోస్ట్ ద్వారా క్లారిటీ ఇచ్చేశారు. పవన్ కళ్యాణ్ ఆ పోస్టర్లో చాలా స్టైలిష్ లుక్కుతో కనిపిస్తూ ఉన్నాడు. ఖుషి లాంటి స్మార్ట్ లుక్స్ తో పాటు మరొకవైపు పంజా లాంటి హై వోల్టేజ్ వైబ్ తో పవన్ కళ్యాణ్ కనిపిస్తూ ఉండడం విశేషం. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 27న విడు దల చేయబోతున్నట్లు అఫీషియల్గా వివరణ ఇచ్చేశారు.

# యూనిక్ కంటెంట్తో ఈగల్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తుంది

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి9న ఈగల్ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో హీరోయిన్ కావ్య థాపర్ 'ఈగల్' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఓ బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ముంబైలో వున్న సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేనిగారు ఈగల్ కథ చెప్పారు. చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. తప్పకుండ సినిమా చేయాలని అనుకు న్నాను. అన్నిటికంటే రవితేజగారి సినిమాలో చేయడం గొప్ప అవకా శం. లుక్ టెస్ట్ చేసిన తర్వాత ఎంపిక చేశారు. ఈగల్లో యాక్షన్ రోమాన్స్ చాలా యూనిక్గా వుంటాయి. రోమాన్స్ అయితే చాలా డిఫరెంట్గా, కొత్తగా వుంటుంది. ఖచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎం జాయ్ చేస్తారు. ఇందులో నా పాత్ర పేరు రచన. జీవితంలో చాలా యునిక్ గోల్స్ వున్న అమ్మాయిగా కనిపిస్తాను. ఇందులో చాలా అద్భుతమైన ప్రేమ కథ వుంది. దాని గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు(నవ్వుతూ). రవితేజగారు, నా పాత్రల మధ్య కెమిస్ట్రీ చాలా యూనిక్గా వుంటుంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈగల్ పై రవితేజ గారు, డైరెక్టర్ కార్తిక్, మా టీం అంతా చాలా హ్యాపీగా, కాన్ఫి డెంట్గా వున్నాం. ఈగల్ తప్పకుండా ప్రేక్షకులని చాలా గొప్పగా అలరి స్తుంది. రవితేజ గారితో సినిమా చేయడం నా అదృష్టం. రవితేజగారి వ్యక్తిత్వానికి నేను పెద్ద అభిమానిని. ఆయన చాలా పాజిటివ్ ఎనర్జీతో వుంటారు. సెట్స్లో చాలా సరదాగా, సపోర్టివ్గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం మర్చి పోలేని అనుభూతి. రచయిత మణిగారు "అద్భుతంగా నటించారు. తెరపై కావ్య కాకుండా రచన కనిపించింది' అన్నారు. రచయిత నుంచి ఈ ప్రశంస రావ డం చాలా తృప్తిని ఇచ్చింది. నా వరకూ పాత్రకు వందశాతం న్యాయం చేశాననే నమ్ముతున్నాను. ఈగల్ బ్యూటీఫుల్ జర్నీ. పోలాండ్, లండన్ ఇలా అద్భుతమైన ఫారిన్ లొకేష న్స్లో ఇంటర్ నేషనల్ లెవల్ లో షూట్ చేశారు. నిజంగా ఒక వెకేషన్ లానే అనిపించింది చాలా ఎంజాయ్ చేశాను.



# భామాకలాపం 2 పాట విడుదల

వైజాగ్ సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్లో ప్రముఖ హీరోయిన్ సీరత్ కపూర్ సందడి చేసింది. భామాకలాపం 2 నుంచి స్వప్న సుందరి.. అనే పాటను ఆమె విడుదల చేశారు. అందరిలో ఆసక్తిని పెంచిన భామాకలాపం 2 సినిమా ఫిబ్రవరి 16న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా వైజాగ్ సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్లో జరిగిన ఈవెంట్లో సీరత్ కపూర్ పాల్గొని పాటను విడుదల చేయటం అందరి దృష్టిని ఆకర్షించింది. పాట విషయానికి వస్తే సినిమాకు సంబంధించిన విషయాన్ని ఈ పాట ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. పొగలు కమ్మినట్లుగా క్లబ్లో ఉండే ప్రత్యేకమైన వాతావరణంలో పాటను చిత్రీకరించారు. సంబంధించిన మరో కోణాన్ని ఆవిష్కరించే ఈ పాట ప్రేక్షకులకు భామాకలాపం 2 చిత్రం ఓ ఆకట్టుకునే సినిమా అనుభవాన్ని అందిస్తుందనే భావనను కలిగించింది. చీకటిగా ఉంటూ పొగ కమ్మేసినట్లుండే వాతావర ణంలో.. క్లబ్లో ప్రత్యేకమైన సెట్టింగులో స్వప్న సుందరి.. పాటను చిత్రీకరించారు. మరీ ముఖ్యంగా సీరత్ కపూర్ డాన్సింగ్ టాలెంట్ ఈ పాట ఆవిష్కరించటమే కాకుండా భామాకలాపం 2 విడుదలకు సంబంధించిన వేదికగా నిలిచింది. క్లబ్లోని చీకటి, ఏదో తెలియని రహ్యం ఉన్న పరిస్థితులు అక్కడున్నాయని చెబుతూ సీరత్ కపూర్ నటనలో కొత్తదనాన్ని పరిచయం చేసింది. దీంతో భామాకలాపం 2 మూవీని చూడటానికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.



# ఫ్యామిలీ స్టార్ ఫస్ట్ సింగిల్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభమయ్యాయి. ఈ సినిమా నుంచి ఈ నెల 7వ తేదీన ఫస్ట్ సింగిల్ 'నందనందనా..' రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ సాంగ్ ప్రోమో ఆకట్టుకుంటోంది. 'నందనందనా..' పాట ప్రోమోలో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జాయ్ ఫుల్ మూడ్ లో కనిపిస్తున్నారు. విజయ్ దేవరకొండ, దర్శకుడు పరశురామ్ పెట్ల సూపర్ హిట్ మూవీ గీత గోవిందంలో ఛాట్ బస్టర్ సాంగ్ 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే...'కు వర్క్ చేసిన లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్, సింగర్ సిధ్ శ్రీరామ్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ కాంబోలో 'నందనందనా..' సాంగ్ వస్తుండటంతో ఈ పాటపై బజ్ క్రియేట్ అవుతోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నట్లు రీసెంట్ గా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఫ్యామిలీ స్టార్ సినిమా సూపర్ హిట్ అవుతుందనే పాజిటివ్ టాక్ ఇప్పటికే మొదలైంది.



# తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే కొడుకు కథే యాత్ర2

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా యాత్ర. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం యాత్ర 2. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా యాత్ర 2 చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం యాత్ర 2 చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించారు. మహి వీ రాఘవ్ మాట్లాడుతూ.. తెలిసిన కథే అయినా.. సినిమాను ఎలా తీశామన్నది ఎవ్వరికీ తెలియదు. ప్రారంభం, ముగింపు అందరికీ తెలిసి ఉండొచ్చు. కానీ సినిమాను ఎలా తీశాం, ఏ ఎమోషన్తో నడిపించామన్నది తెలియదు. ఈ టీజర్, ట్రైలర్లో చూసిన సీన్లు ప్రజలకి తెలిసి ఉండకపోవచ్చు. ఓ చెవిటి అమ్మాయితో ఉన్న సీన్, ఓ అంధుడితో సీన్ ఇవన్నీ బయటి ప్రజలకు తెలియవు. ఇలాంటి ఎన్నో ఎమోషనల్ సీన్స్, ఎన్నో తెలియని అంశాలతో యాత్ర 2ని తీశాను. ట్రైలర్లో చూపించిన ఆ ఎమోషనల్ సీన్లు నిజంగానే జరిగాయా? లేదా? అన్నది పక్కన పెడితే.. ఆ సీన్తో ఎమోషన్ను జనాలకు కనెక్ట్ చేశామా? అన్నదే సినిమా ఉద్దేశం. వైఎస్సార్ పేదల కోసం, వికలాంగుల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని చెప్పే ఉద్దేశంలో ఆ సీన్ అనుకోవచ్చు. వైఎస్ జగన్గారు పాదయాత్ర చేసినప్పుడు ఎంతో మంది ఆయన వెనకాల నిలిచారు అనేది చెప్పడం కోసం ఆ అంధుడి పాత్రని చూపించాం. ఇక ఈ చిత్రంలో వైఎస్సార్ గారి మరణానికి సంబంధించిన కారణాలు చూపించలేదు. ఇందులో కేవలం ఓ తండ్రికి కొడుకు ఇచ్చిన మాట అనే పాయింట్ చుట్టూనే తిరుగుతుంది. ఢిల్లీని ఎదురించడం, సీఎం అయిపోవడం అనేది నా కథ కాదు. ఇందులో నేను ఎవ్వరినీ కించపరిచేలా పాత్రలు సృష్టించలేదు. నిజానిజాలు జనాలకు తెలుసు. ఒక పాత్రని హీరో చేయడం కోసం ఇంకో పాత్రను తక్కువ చేసి చూపించలేదు. ఎన్ని సినిమాలు రిలీజ్ అయినా, రీ రిలీజ్ చేసినా పర్వాలేదు.. అన్నీ బాగా ఆడాలి.. ఆ డబ్బులన్నీ మన ఇండస్ట్రీకే వస్తాయి. అన్ని సినిమాలకు కలెక్షన్స్ వస్తే.. థియేటర్లు బాగుంటాయి కదా. ప్రతీ రాజకీయ నాయకుడి మీద కేసులుంటాయి. ఇందులో ఎవరికీ డప్పు కొట్టలేదు. నమ్మేలా ఉందా? భజనలా అనిపించిందా? అన్నది ఆడియెన్స్కి అర్థం అవుతుంది. సినిమాలంటే.. నిజాలైనా చూపించాలి.. నమ్మేలా అయినా చూపించాలి. ఇందులో నిజాలెంత?, కల్పితం ఎంత అంటే.. అన్నంలో నీళ్లలా 1:2 శాతం అని చెప్పలేం. మమ్ముట్టి గారు చేసిన ఆ మూగమ్మాయి సీన్ నిజమా? అంటే నేను చెప్పలేను..కానీ ఆ పాత్ర సోల్, ఎమోషన్ మాత్రం నిజం అని అన్నారు.



# వామ్మో శ్రీలీల అంటున్న మేకర్స్...?

హీరోయిన్ సినీ లైఫ్ టైమ్ ఎంత చిన్నగా ఉంటుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. ఎంత ఫాస్టా కెరియర్లో పైకి వస్తారో.. ఎంత క్రేజ్ సంపాదించుకుంటారో.. ఒక్కసారిగా అంతే డవున్ అయిపోతుంటారు. తాజాగా తెలుగు ఇండస్ట్రీలో తారాజువ్వలాగా ముందుకు దూసుకు వచ్చిన బ్యూటీ శ్రీలీల. ప్రస్తుతం ఈ బ్యూటీకి టైమ్ బాలేదని చెప్పాలి. అంతా నెగిటివ్ సెంటిమెంట్ని మూటగట్టుకుంటుంది. మొన్నటివరకు శ్రీలీల డేట్స్ కోసం ఎదురు చూసిన మేకర్స్ అంతా... ఇప్పుడు ఆమెను వద్దంటున్నారు. ఏదో నెగిటివ్ ఫీల్ రావడంతో.. అందులోనూ గుంటూరు కారం సినిమా తరువాత ఈమె పరిస్థితి మరీ అల్లకల్లోలమయిందని చెప్పాలి. వరుస పెట్టి చాలా పెద్ద ప్రాజక్టులకు సైన్ చేసింది ఈ భామ. వాటిలో అన్నిటికంటే పెద్ద ప్రాజక్ట్ ఒకటి రిజక్ట్ అయ్యేలా ఉంది. ప్రస్తుతం శ్రీలీల అవసరమా అనేటట్లు ఉంది పరిస్థితి. ఈ అమ్మడు ఆల్రెడీ ఆ ప్రాజక్టుకి సంబంధించి కొంత మొత్తం అడ్వాన్స్ కూడా తీసుకున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితిని గతంలో పూజాహెగ్డే కూడా అనుభవించిన విషయం తెలిసిందే. మరి ఇప్పుడు సేమ్ శ్రీలీల విషయంలో కూడా రిపీట్ అవుతుంది. కాకపోతే శ్రీలీలకి ఈ ప్రాబ్లమ్ కాస్త ముందుగానే వచ్చినట్లుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044